TS-02-0202828

GLOBE 24/7 న్యూస్

ప్రతి క్షణం.. మీ ముందు

రండి ... అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం ... !!
జర్నలిజంపై ఆసక్తి ఉన్నవారు
సమాజంలో జరుగుతున్న అసమానతలను, అవినీతి,
ఎప్పటికప్పుడు నిజాలను నిర్భయంగా వెలికి తీయాలనే తపన
అవినీతిని అంతమొందించాలనే తాపత్రయం
ఉన్నవారికి సదవకాశం.
నిత్యాన్వేషణ, సామాజిక, రాజకీయాలపై
అవగాహన కలిగివుండి తగిన విద్యార్హతలు ఉన్నవారు.
GLOBE 24/7 న్యూస్ ప్రతి క్షణం.. మీ ముందు
రిపోర్టర్లుగా పనిచేయుటకు
ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాలలోని
జిల్లాలు, నియోజకవర్గాలు
మరియు మండల కేంద్రాల్లో
పనిచేయాలని ఆసక్తిఉన్నవారు
వెంటనే సంప్రదించండి.
ఫోన్ నెంబర్లు :
76740 77551

రంగారెడ్డి | సంపుటి : 1 | సంచిక : 99 | పేజీలు : 8 | బుధవారం 25 ఫిబ్రవరి 2026 | వెల : 4/-

### డీజీపీ ఎదుట లొంగిపోయిన

# మావోయిస్టు అగ్రనేతలు

- దేవ్‌జీ, బడే చొక్కారావు, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డి
- డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు దేవ్‌జీ, బడే చొక్కారావు, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డి
- మావోయిస్టు నేతలు అజ్ఞాతం వీడటంతో ముగిసిన దండకారణ్య పోరు



హైదరాబాద్

తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట మావోయిస్టు అగ్రనేతలు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో అగ్రనేత దేవ్‌జీ, బడే చొక్కారావు, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డిలు ఉన్నారు. లొంగిపోయిన నలుగురు మావోయిస్టులకు డీజీపీ రివార్డు చెక్కులను అందించారు. దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి ప్రస్తుతం మావోయిస్టు పార్టీ సెక్రటరీగా ఉన్నారు. తిప్పిరి తిరుపతి జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన వ్యక్తి. కోరుట్లలో ప్రాథమిక విద్య, - మిగతా3లో



### రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా అమెరికాతో ట్రేడ్ డీల్

- యుద్ధ నిర్ణయం రాజకీయమే కానీ సైనికులది కాదని వ్యాఖ్య
- ఇండో, యూఎస్ ట్రేడ్ ఒప్పందం రైతులకు వ్యతిరేకమని ఆరోపణ
- పార్లమెంట్‌ను పక్కన పెట్టి ట్రంప్‌తో మోదీ డీల్ చేశారంటూ విమర్శ
- లోక్‌సభలో మాట్లాడనివ్వలేదని ఆవేదన

### మున్సిపల్ ఎన్నికల తరహాలోనే

# పరిషత్ ఎన్నికలు

- తెలంగాణలో మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు
- కేంద్రంలో రిజర్వేషన్ల అంశం తేలాకే ముందుకు!
- మంత్రివర్గ సమావేశంలో అధికారిక ఎజెండా, పరిషత్ ఎన్నికల అంశాలపై చర్చ
- బీసీ రిజర్వేషన్ల అంశంపై అసెంబ్లీ తీర్మానంపై కేంద్రం నిర్ణయానికై ఎదురుచూపు
- విషయం తేలితే పరిషత్ ఎన్నికలకు వెళ్లే అవకాశం



హైదరాబాద్

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని అధికార కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా బీసీలకు కేటాయి స్తామన్న రిజర్వేషన్ల కల్పనపై కేంద్ర ప్రభుత్వం ఏదో ఒకటి తేల్చిన తర్వాతే మండల, జిల్లా పరిషత్ ఎన్నికలకు వెళ్లే యోచనలో తెలంగాణ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. మంత్రివర్గ సమావేశంలో అధికారిక ఎజెండాపై పరిషత్? ఎన్నికలతో పాటు మరికొన్ని రాజకీయ అంశాలపై చర్చలు జరిపినట్లు తెలిసింది. బీసీ రిజర్వేషన్ల అంశంపై అసెంబ్లీ తీర్మానాన్ని, బిల్లును కేంద్రానికి పంపింది. దీనిపై కేంద్రం ఏం నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలని. అప్పటి వరకు జిల్లా, మండల పరిషత్ ఎన్నికలు నిర్వహించకుండా వేచి చూద్దామని సీఎం రేవంత్? ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై రాష్ట్ర మంత్రులు, ఇతర నాయకులు సీఎం మాటలకు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. తెలంగాణలోని మున్సిపల్ ఎన్నికల్లో - మిగతా3లో



# చైనా జే-20కి చెక్...

- రష్యా మోడ్రన్ స్టెల్త్ విమానాల వైపు భారత్ చూపు!
- ఐదో తరం స్టెల్త్ విమానాల కోసం భారత్ ప్రయత్నాలు!
- రష్యా సుఖోయ్ సూ-57 ఫైటర్ జెట్లపై భారత వాయుసేన ఆసక్తి
- ఆపరేషన్ సిందూర్ తర్వాత స్టెల్త్ టెక్నాలజీ ప్రాముఖ్యత గుర్తింపు
- చైనా జే-20కి పోటీగా వాయుసేనను ఆధునికీకరించే ప్రణాళిక
- స్వదేశీ ఏఎంసీఏ ప్రాజెక్ట్ ఆలస్యం కావడంతో మధ్యంతర పరిష్కారంగా పరిశీలన
- దాదాపు 40 విమానాల కొనుగోలుకు చర్చలు!



### కేరళమ్‌గా కేరళ రాష్ట్రం పేరు

- కేరళ పేరును 'కేరళం'గా మారుస్తూ కేంద్ర కేబినెట్ నిర్ణయం
- కేరళ ప్రతిపాదనకు ఆమోదం తెలిపిన కేంద్ర కేబినెట్

### రాష్ట్ర బడ్జెట్ అంచనాలకు దూరంగా

# కేంద్ర గ్రాంట్లు



- రాష్ట్రాలకు గ్రాంట్ల రూపంలో నిధులు
- ఆశించిన దానిలో మూడో వంతూ రావడం లేదు
- బడ్జెట్ అంచనాలకు దూరంగా కేంద్ర గ్రాంట్లు
- ఏటా బడ్జెట్‌లో గ్రాంట్ల మొత్తాన్ని భారీగా అంచనా వేస్తూ వస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- ఆశించిన దానిలో మూడోవంతు కూడా రాని నిధులు

హైదరాబాద్

కేంద్రం నుంచి వస్తున్న గ్రాంట్లు బడ్జెట్ అంచనాలను ఏమాత్రం అందుకోవడం లేదు. ఏటా రాష్ట్ర బడ్జెట్‌లో గ్రాంట్ల మొత్తాన్ని భారీగా అంచనా వేస్తూ వస్తున్నారు. తీరా చూస్తే నిధులు మాత్రం ఆశించిన దానిలో మూడో వంతు కూడా రావడం లేదు. ఫలితంగా బడ్జెట్ అంచనాలకు దూరంగా ఉంటోంది. కేంద్ర ప్రభుత్వం నుంచి పన్నుల్లో వాటాతో పాటు రాష్ట్రాలకు గ్రాంట్ల రూపంలో నిధులు వస్తుంటాయి. ఈ నిధులు వివిధ రూపాల్లో వస్తుంటాయి. ప్రతి ఐదేళ్లకు ఒకసారి కేంద్ర ఆర్థికసంఘం ఇచ్చే సిఫార్సులకు అనుగుణంగా రాష్ట్రాలకు కేంద్రం గ్రాంట్ల రూపంలో నిధులు ఇస్తుంది. స్థానిక సంస్థలకు ఇచ్చే నిధులతో పాటు ఎన్డీఆర్ఎఫ్ కింద ఈ నిధులు ఉంటాయి. ఎన్నికల నిర్వహణ, తదితర షరతులకు లోబడి ఈ నిధులను కేంద్రం రాష్ట్రాలకు విడుదల చేస్తుంది. కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా కూడా రాష్ట్రాలకు నిధులు వస్తుంటాయి. ఆయా పథకాల నిబంధనలకు లోబడి రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసే వాటాకు అనుగుణంగా కేంద్రం నిధులు ఇస్తుంది. కొన్ని ప్రత్యేక సందర్భాలు, అవసరాలను పరిగణలోకి తీసుకొని కేంద్ర ప్రభుత్వం తన విచక్షణ మేరకు రాష్ట్రాలకు ప్రత్యేక గ్రాంట్ల రూపంలో - మిగతా3లో



### రేవంత్ రెడ్డీ గుర్తుపెట్టుకో.. నువ్వు చిప్పకూడు తినే సమయం కచ్చితంగా వస్తది

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- జైలులో పెడితే మా నాయకులు భయపడతారని కాంగ్రెస్ నేతలు అనుకుంటున్నారు
- ఇలాంటి ఉడుత ఊపులకు తాము భయపడబోం
- 'కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాయి
- బీఆర్ఎస్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేశారు


ఆదిలాబాద్

ఆదిలాబాద్ జిల్లా జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ బాల్క సుమన్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. జైలులో పెడితే మా నాయకులు భయపడుతారని కాంగ్రెస్ నేతలు అనుకుంటున్నారని, ఇలాంటి ఉడుత ఊపులకు తాము భయపడబోమని కేటీఆర్ చెప్పారు. బాల్క సుమన్ ఇవాళ కొత్తగా జైలుకుపోలేదని, తెలంగాణ ఉద్యమ సమయంలో ఆరు నెలలు జైల్లో ఉన్నాడని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మున్సిపాలిటీల్లో అక్రమంగా అధికారాన్ని హస్తగతం - మిగతా3లో



### అమెరికా అతిపెద్ద యుద్ధనౌకలో వింత కష్టాలు

- ఇరాన్‌తో ఉద్రిక్తతల నడుమ టాయిలెట్లతో తిప్పలు!
- అమెరికా యుద్ధనౌక జెరాల్డ్ ఫోర్డ్‌లో సమస్యలు
- నౌకలోని టాయిలెట్లు, మురుగునీటి వ్యవస్థ తరచూ విఫలం



### జయలలిత జయంతికి గుడ్‌న్యూస్

- కొత్త పార్టీపై శశికళ పరోక్ష సంకేతాలు
- తమిళనాడు మాజీ సీఎం జయలలిత 78వ జయంతి వేడుకలు
- తన స్నేహితురాలు జయలలితకు నివాళులర్పించిన శశికళ
- ఈ క్రమంలో కీలక వ్యాఖ్యలు

# బద్దం బాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్న కర్నాటి

**గ్లోబ్ న్యూస్ 24/7 ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** స్వర్గీయ బద్దం బాల్ రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం హైదరాబాద్ కు చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడు విద్యార్థి దశలోనే ఉద్యమాలలో పని చేసినారు తరువాత జనసంఘంలో చేరాడు 1977లో జన జనసంఘ నేతలతో పాటు జనతా పార్టీలో చేరాడు 1980లో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావంతో రాష్ట్రస్థాయి నాయకుడిగా ఎదిగాడు 1985 నుండి 94 వరకు మూడుసార్లు కార్వాన్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి శాసనసభకు ఎన్నికయ్యారు కార్వాన్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి శాసనసభకు ఎన్నికయ్యారు నియోజకవర్గ ప్రజలు కార్వాన్ టైగర్ గా పిలువబడినారు 1991 1998 1999లలో హైదరాబాద్ లోకసభ స్థానానికి పోటీ చేసి ఓడిపోయినారు ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులుగా పదవీకాలం 1985 నుండి 1999 వరకు ముందు బాకర్ ఆగ నియోజవర్గం కార్వాన్ వ్యక్తిగత వివరాలు వీరి యొక్క జననం, 7,3,1945, వీరి యొక్క జన్మస్థలం అలియాబాద్ ఓల్డ్ సిటీ హైదరాబాద్ వీరి యొక్క మరణం, 23,2,2019, రోజున బంజర హిల్స్ లో మరణించినారు రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ వీరి యొక్క భాగస్వామి యాదమ్మ సంతానం , అరుణ కుమార్తె, గోపాల్ రెడ్డి, శివపాల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, నివాసము బంజర హిల్స్ కార్వాన్ అసెంబ్లీ స్థానం నుండి 1985లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి 977 7, ఓట్ల మెజార్టీతో విరాసత్ రసూల్ ఖాన్ పై గెలిచారు, 1989లో 3066, ఓట్ల మెజారిటీతో బాకర్ ఆగపై గెలిచారు, 1994లో 13 293 ఓట్ల మెజార్టీతో సయ్యద్ సజ్జాద్ పై విజయం సాధించినారు శాసనసభ్యునిగా హ్యాట్రిక్ విజయాలు సాధించినారు ఆయన 1991 నుండి 98 99 హైదరాబాద్ లోక్సభ స్థానం నుంచి బిజెపి తరఫున పోటీచేసి ఓడిపోయినారు, 1999 2004 2019 వరకు కార్వాన్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్నారు 2018 లో రాజేందర్ నగర్ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయినారు 1979లో బద్దం బాల్ రెడ్డి గారు ఇంటికి వెళు ్ళచుండగా శాలిబండ వద్ద కొందరు దుండగులు కత్తులు రాళ్లతో దాడి చేసినారు చనిపోయాడని భావించి వదిలి వెళ్లారు స్థానికులు గుర్తించి అతనిని రక్షించారు బాల్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ, 23,2,2019, రోజున మరణించినారు మరి ఇంత మంచి రాజకీయ నాయకుడు హైటెక్ సాధించిన పాతబస్తీ టైగర్ కార్వాన్ టైగర్ గోల్కొండ టైగర్ గా పిలువబడు బద్దం బాల్రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా మరొక్కసారి నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం సమాజమే నా ఇల్లు ప్రజలే నా దేవుళ్ళు ప్రజల కోసం ప్రగతి కోసం ఈ నా దేహం, కన్నీళ్లు ఎక్కడో, కష్టాలు ఎక్కడో, కర్నాటి ఎక్కడ, కె ఎం ఆర్ అంటేనే కర్నాటి మనోహర్, ఏటీఎం అంటేనే ఎనీ టైం మనోహర్, దట్ ఇస్ కర్నాటి థిస్ ఇస్ మనోహర్

బద్దం బాల్‌రెడ్డి



ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుడు

## దేవులపల్లి కృష్ణ శాస్త్రి వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్న కర్నాటి

దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రి



దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రి

**గ్లోబ్ న్యూస్ 24/7 ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు స్వర్గీయ దేవులపల్లి కృష్ణశాస్త్రి గారి వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ భారత రచయిత , 1897 నుండి 1980 వరకు దేవులపల్లి కృష్ణ శాస్త్రి గారు , 15,11,1897, రోజున జన్మించినారు మరియు వీరి యొక్క మరణం, 24,2,1980, రోజున మరణించడం జరిగింది తెలుగు కవి తెలుగు భావ కవిత రంగంలో కృష్ణశాస్త్రి ఒక ముఖ్య అధ్యాయనం ఆయన రేడియోలో లలిత గీతాలు నాటికలు సినిమాల్లో పాటలు రాయడం ద్వారా ప్రఖ్యాతి పొందారు చిన్న వయసు నుండి రచనలు ఆరంభించి 1929లో రవీంద్రనాథ్ ఠాగూర్ గారిని కలిసి ఆ తరువాత ఆయన కవిత్వంలో బారుక వెల్లివిరిసింది 1945లో ఆకాశవాణిలో చేరి అనేక పాటలు నాటికలు రచించినారు మరి వీరి యొక్క జన్మస్థలం వీరి యొక్క పూర్తి పేరు దేవులపల్లి వెంకట కృష్ణశాస్త్రి గారు రావు వారి చంద్రపాలెం పిఠాపురం దగ్గర నివాసం రావు వారి చంద్రపాలెం పిఠాపురం దగ్గర తూర్పుగోదావరి జిల్లా వృత్తి పెద్దాపురం మిషన్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు ప్రసిద్ధ తెలుగు సినిమా పాటలు రచయితలు వీరి యొక్క మతం హిందు భార్య రాజహంస మరణం 2002 సంతానం దేవులపల్లి సుబ్బారామశాస్త్రి బుజ్జాయి కూతురు సీత వీరికి పురస్కారాలు 1975లో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో కళా ప్రపూర్ణ 1978లో సాహిత్య అకాడమీ అవార్డు 1976లో పద్మభూషణ్ అవార్డు నేడు వీరి యొక్క వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం సమాజమే నా ఇల్లు ప్రజలే నా దేవుళ్ళు ప్రజల కోసం ప్రగతి కోసం ఈ నా దేహం, కన్నీళ్లు ఎక్కడో, కష్టాలు ఎక్కడో, కర్నాటి అక్కడ, కే ఎం ఆర్, అంటే నీ కర్నాటి మనోహర్, ఏటీఎం అంటేనే ఎనీ టైం మనోహర్, దట్ ఇస్ కర్నాటి థిస్ ఇస్ మనోహర్

## సత్తా చాటిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల తంగడపల్లి విద్యార్థులు...




**గ్లోబ్ న్యూస్ చేవెళ్ల...** వెల్సన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఖీచీ క్విజ్ పోటీలో ద్వితీయ బహుమతి సాధించిన ప్రాథమిక పాఠశాల తంగడపల్లి విద్యార్థులు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే వెంకటయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రోత్సహిస్తున్న వెల్స్పున్ ఫౌండేషన్ యాజమాన్యాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో వెల్స్పున్ పౌండేషన్ యాజమాన్యం సురేఖ, కోఆర్డినేటర్ భద్రప్ప, రమేష్, విమల, ఉపాధ్యాయులు అనసూయ రామచంద్రయ్య మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థి విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో జరిగిన సంఘటనపై నిలదీస్తున్న విషారాధన మహారాజ్




**గ్లోబ్ న్యూస్ 24/7 ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో జాతర సందర్భంగా బీసీ చాకలి కులస్తులపై రెడ్డి వర్గం క్రూరంగా దాడి చేసి రెండు నెలల పసిపాపను తన్నడం వలన పాప చనిపోయినది మరియు ఆ పాప తల్లి తండ్రులను ఇద్దరిని కూడా ఒక రూములో బంధించి విపరీతంగా కొట్టడం జరిగింది మరియు వీరికి న్యాయం చేయాలని కోరుతూ విశారాధన మహారాజు గారి ఆధ్వర్యంలో పెద్ద ధర్నా కార్యక్రమం జరిగింది డి.ఎస్.పి గారితో వాగ్వివాదానికి దిగిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ చైర్పర్సన్ డాక్టర్ విశారదన్ మహారాజు గారు మూడు రోజులు ఆ యొక్క పోలీస్ స్టేషన్ వద్దనే ఉండుకుంటూ ధర్నా కార్యక్రమంలో పాల్గొంటూ వందలాదిమందితో వేలాది మందితో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది బాధితురాలికి న్యాయం జరిగేంతవరకు ఇక్కడి నుండి కదిలేదే లేదు అనే సంకేతాలు ఇచ్చుకుంటూ గట్టిగా నిలదీసిన విషారాధన మహారాజు గారు వీరితో పాటు వివిధ బీసీ సంఘాల నాయకులు ముఖ్యంగా, మాజీ ఐఏఎస్ చిరంజీవి గారు, బాలగోని బాలరాజ్ గౌడ్ గారు, డాక్టర్ పృథ్వి రాజుగారు, తీన్మార్ మల్లన్న గారు, సుధా గాని హరి శంకర్ గౌడ్ గారు వీరందరూ కూడా పెద్ద సంఖ్యలో ధర్నా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది బాధితులకు అండగా నిలిచిన బీసీ నాయకులకు బీసీ సమాజానికి మీ అందరికీ కూడా ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలియజేస్తూ బాధితురాలికి న్యాయం చేకూరాలని మరొక్కసారి కోరుకుంటూ కర్నాటి మనోహర్ బిసి ఉద్యమ మహేశ్వరం, ఏఐ డబ్ల్యూ ఎఫ్ కోర్ కమిటీ సభ్యులు

# ప్రజల వద్దకే వారంతపు సంత

**తిమ్మాపూర్ లో మంగళవారం కూరగాయలు, పశువులు, గొర్లు మేకల అంగడిని ప్రారంభించిన సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్-**

**గ్లోబ్ న్యూస్, దుబ్బాక, ఫిబ్రవరి 24:** వారంతపు సంతతో రైతులకు వినియోగదారులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని గ్రామ సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్ పేర్కొన్నారు.సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని తిమ్మాపూర్ లో గ్రామసర్పంచ్ గుర్రాల శ్రీనివాస్,పాలక వర్గం ఆధ్వర్యంలో మంగళవారం కూరగాయలు, పశు వులు,గొర్ల,మేకల అంగడిని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారంతపు అంగడితో తిమ్మాపూర్ చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ప్రయోజనకారంగా ఉంటుందన్నారు.ఈ సంతలో తాజా కూరగాయలు లభిస్తాయాని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తాజా కూరగాయలు తీసుకోవడం వల్ల ప్రజల శారీరక మానసిక వృద్ధి పెరుగుతుందని అన్నారు.వారపు అంగడిని



ఏర్పాటు చేసినా గ్రామ సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్ గ్రామ ప్రజలు రైతులు అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,గ్రామ ఉపసర్పంచ్ విజయ్ కుమార్ గౌడ్,వార్డ్ మెంబర్లు రామవరం రమేష్ రెడ్డి, కనకయ్య, పెద్దోళ్ల రేష్మ, కీర్తన, లావణ్య, శిరీష, కళావతి, నరేష్, ఆర్ లింగం,రాజు మహేందర్ రెడ్డి, నారాయణ, ప్రభాకర్, రంగారెడ్డి, పద్మనాబునిపల్లి గ్రామ సర్పంచ్ వేముల అరుణ రాజేష్, గ్రామ ప్రజలు, రైతులు, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి బ్రేక్ ఫాస్ట్ చేసిన కౌన్సిలర్ తునికి సురేష్

**గ్లోబ్ న్యూస్,దుబ్బాక:ఫిబ్రవరి 24:** మార్నింగ్ వాక్ లో భాగంగా మంగళవారం దుబ్బాక పట్టణంలోని 14వ వార్డులో కౌన్సిలర్ తునికి సురేష్ హాస్టల్ విద్యార్థులతో కలిసి బ్రేక్ ఫాస్ట్ చేశారు. 14 వ వార్డులో కౌన్సిలర్ తునికి సురేష్ మార్నింగ్ వాక్ లో కాలనీలో కలియ తిరుగుతూ కాలనీలో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మార్నింగ్ వాక్ లో భాగంగా వార్డులోని ప్రభుత్వ హాస్టల్ ను సందర్శించి పారిశుధ్య, తాగు నీటి సమస్యలపై ఆరా తీశారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అనే విషయంపై ఆరా తీశారు. హాస్టల్ లో ఎలాంటి ఇబ్బంది నెలకొన్న తన దృష్టికి తీసుక రావాలని సిబ్బందికి సూచించారు. వార్డులో డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. తాగు నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని కోరారు. వార్డులో నెలకొన్న సమస్యలు, ప్రజల ఇబ్బందులు పరిష్కారమే ధ్యేయంగా పని చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ప్రతి మంగళవారం మార్నింగ్ వాక్ చేస్తూ ప్రజలతో



ముఖాముఖి కార్యక్రమం చేస్తున్నట్లు కౌన్సిలర్ ప్రకటించారు.

## జయలలిత జయంతి శుభాకాంక్షలు తెలియజేసిన కర్నాటి

జె. జయలలిత
J Jayalalitha
ஜெ. ஜெயலலிதா



16th

**గ్లోబ్ న్యూస్ 24/7 ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు స్వర్గీయ తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు నివాళులు అర్పిస్తూ కర్నాటి మనోహర్ వీరి యొక్క జననం, 24,2,1948, అప్పటి మైసూర్ రాష్ట్రంలోని పాండవపురం తాలూకా మేలుకోటే గ్రామం తల్లితండ్రులు జయరాం వెధవల్లి దంపతులకు జన్మించిన జయలలిత గారు తల్లి ఒక తమిళ అయ్యంగార్ బ్రాహ్మణ వంశానికి చెందిన ది జయలలిత అసలు పేరు కోమలవల్లి ఆమె గారి పేరు బ్రాహ్మణ సంప్రదాయాన్ని అనుసరించి ఆమెకు రెండు పేర్లు పెట్టారు జయలలిత అనే రెండవ పేరును పాఠశాలలో చేర్పిటప్పుడు నమోదు చేశారు జయలలిత వీరి యొక్క మరణం, 5,12,2016, రోజున మరణించారని చెప్పడానికి చింతిస్తున్నాను ప్రముఖ రాజకీయ నాయకురాలు తమిళనాడు రాష్ట్రానికి, 2015, మే నుండి, 2016 , డిసెంబర్లో మరణించేంతవరకు ముఖ్యమంత్రిగా కొనసాగినారు అంతకు మునుపు 1991 నుండి 1996 వరకు 2001 లో కొంతకాలం 22 నుండి 2006 వరకు కూడా ముఖ్యమంత్రిగా పని చేసినారు రాజకీయ రాజకీయాలలో రాక మునుపు తమిళం తెలుగు కన్నడ భాషల్లో సుమారు 140 సినిమాలలో నటించారు 1961 నుండి 1980 వరకు ఎక్కువగా కథానాయకగా పనిచేశారు తమిళనాడు ప్రాంతీయ పార్టీ అయినా ఏఐఏడీఎంకే పార్టీ యొక్క సాధారణ కార్యదర్శిగా ఆమె పనిచేశారు అభిమానులు ఆమెను పురుచి తలైవి విప్లవ నాయకురాలు అని మరియు అమ్మ అని పిలిచేవారు 16వ ముఖ్యమంత్రిగా, 16,5,2011, నుండి, 28,9,2014, వరకు ముఖ్యమంత్రిగా కొనసాగినారు అంతకుముందు ఎం కరుణానిధి వీరి యొక్క నియోజకవర్గం శ్రీరంగం 14వ ముఖ్యమంత్రిగా, 2,3,2002, నుండి, 12,5,2006, వరకు ముఖ్యమంత్రిగా అంతకుమునుపు పన్నీర్ సెల్వం, 14,2,2001, నుండి, 21,9,2001, వరకు ముఖ్యమంత్రిగా అంతకుముందు ఎం కరుణానిధి, 11వ ముఖ్యమంత్రిగా, 24,6,1991, నుండి, 12,5,1996, వరకు అంతకుముందు రాష్ట్రపతి పాలన తరువాత కరుణానిధి వీరి యొక్క జన్మస్థలం మైసూర్ రాష్ట్రం భారతదేశం రాజకీయ పార్టీ ఏఐఏడీఎంకి నివాసం పోయెమ్ గార్డెన్ చెన్నై భారతదేశం మతం హిందూ నేడు వీరి యొక్క జయంతి సందర్భంగా మరొక్కసారి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం సమాజమే నా ఇల్లు ప్రజలే నా దేవుళ్ళు ప్రజల కోసం ప్రగతి కోసం ఈ నా దేహం, కన్నీళ్లు ఎక్కడో, కష్టాలు ఎక్కడో, కర్నాటి ఎక్కడ, కె ఎం ఆర్ అంటేనే కర్నాటి మనోహర్, ఏటీఎం అంటేనే ఎనీ టైం మనోహర్ , దట్ ఇస్ కర్నాటి దిస్ ఇస్ మనోహర్

## మహేశ్వరం మండలం జెడ్పిటిసి,ఎంపిటిసి ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న

: సబితా ఇంద్రారెడ్డి



**గ్లోబ్ న్యూస్ 24/7 ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని మహేశ్వరం మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సబితా ఇంద్రారెడ్డి గారు.. మహేశ్వరం మండలం నాగారం గ్రామంలోని పి.ఏ.సి.ఎస్ చైర్మన్ & డి.సి.ఎం.ఎస్ డైరెక్టర్ మంచే పాండు యాదవ్ గారి ఫార్మ్ హౌస్ లో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీలో లీడర్ మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారు మాట్లాడుతూ :- వికలాంగులకు 6 వేలు, వృద్ధులకు 4 వేలు, రైతులకు రైతు భరోసా, రైతు కూలీలకు, కౌలు రైతులకు, విద్యార్థులకు స్కూటీలు, అసంపూర్ణ రుణమాఫీ, కాంగ్రెస్ పార్ట్ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిందన్నారు..బిఆర్ఎస్ పార్టీ తరుపున హామీల అమలుపై పోరాటం చేయాలన్నారు..అలాగే వీటన్నింటి పై ప్రజలు చర్చించుకునేల విదంగంగా చెయ్యాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలు అమలులో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. మహేశ్వరం మండల పరిదిలలోని జెడ్పిటిసి తో పాటు 13 ఎంపీటీసీకు 13 గెలుచుకోవలని, రంగారెడ్డి జిల్లా చైర్ పర్సన్ తో పాటు మహేశ్వరం ఎంపిపి గా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను కూర్చోబెట్టి బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేయాలని దిశానిర్దేశం చేశారు....ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయండి



**జగిత్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గ్లోబ్ న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్** ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు ఆందోళనకు గురికాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు క్రమశిక్షణ సమయపాలన పాటించే కేంద్రాలకు ముందుగానే చేరుకోవాలని హాల్ టికెట్ తీసుకెళ్లాలని తెలిపారు పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వెల్లడించారు.

# కేరళమ్‌గా కేరళ రాష్ట్రం పేరు

కేరళ రాష్ట్రం పేరును 'కేరళమ్'గా మార్చాలన్న ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనకు కేంద్ర మంత్రి మండలి మంగళవారం ఆమోదం తెలిపింది. నూతన పీఎంఓ కాంప్లెక్స్ 'సేవా తీర్థ్'లో ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన తొలి కేబినెట్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

'కేంద్ర కేబినెట్ ఆమోదం పొందిన తరువాత, భారత రాష్ట్రపతి 'కేరళ పేరు మార్పు బిల్లు, 2026'ను కేరళ రాష్ట్ర శాసనసభకు పంపిస్తారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్-3 ప్రకారం, కేరళ రాష్ట్రం తన అభిప్రాయాన్ని తెలియజేసేందుకు ఈ ప్రక్రియను చేపడతారు. కేరళ శాసనసభ అభిప్రాయాన్ని తెలుసుకున్న తర్వాత, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి సిఫారసుతో పార్లమెంట్?లో కేరళ పేరు మార్పు బిల్లు- 2026ను ప్రవేశపెడుతుంది' అని అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు.

వాస్తవానికి కేరళ పేరును 'కేరళం'గా మార్చాలని కోరుతూ 2024 జూన్ 24న కేరళ శాసనసభ ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించింది. "మలయాళం భాషలో రాష్ట్రం పేరు 'కేరళం'. 1956 నవంబర్ 1న భాషా ప్రాతిపదికన రాష్ట్రాలు ఏర్పడ్డాయి. కేరళ పిరవి దినం కూడా నవంబర్ 1నే జరుగుతుంది. వాస్తవానికి స్వాతంత్ర్య పోరాట కాలం నుంచే మలయాళం మాట్లాడే వారందరికీ కలిపి 'ఐక్య కేరళం' కావాలనే డిమాండ్ బలంగా ఉండేది. అయితే రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్?లో మాత్రం 'కేరళ' అని నమోదు చేశారు. అందుకే ఆర్టికల్ 3 ప్రకారం రాష్ట్రం పేరును 'కేరళం'గా మార్చాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాం" అని 2024లో చేసిన ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

**రాష్ట్రాల పేర్లు ఇలా మార్చవచ్చా?**

రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం, ఇప్పటికే ఉన్న రాష్ట్రాల పేర్లను మార్చే అధికారం పార్లమెంట్?కు ఉంటుంది. అయితే



ఇలాంటి బిల్లును రాష్ట్రపతి సిఫారసు లేకుండా పార్లమెంట్?లో ప్రవేశపెట్టడానికి వీల్లేదు. అంతేకాదు సంబంధిత రాష్ట్ర శాసనసభకు ఆ బిల్లును పంపి నిర్ణీత సమయంలోగా అభిప్రాయాలను కోరాల్సి ఉంటుంది. అయితే ఇప్పటికే కేరళ రాష్ట్రం పేరు మార్పు అంశాన్ని కేంద్ర హోం మంత్రిత్వశాఖ పరిశీలించింది. కేంద్ర హోం మంత్రి అమిత్? షా ఆమోదంతో డ్రాఫ్ట్ కేబినెట్ నోట్?ను న్యాయవ్యవహారాల శాఖ, శాసన సభ విభాగాలకు, న్యాయమంత్రిత్వ శాఖలకు పంపారు. వారు కూడా ఈ ప్రతిపాదనకు తమ సమ్మతిని తెలియజేశారు.

**కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు**

మంగళవారం కేంద్ర కేబినెట్ కేరళ పేరు మార్పుతో పాటు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దేశవ్యాప్తంగా బాలికలందరికీ ఉచితంగా హెచ్?పీవీ వ్యాక్సినేషన్ చేయించాలని తీర్మానించింది. అలాగే 14 ఏళ్ల బాలికలకు ఉచితంగా గర్డాసిల్ ఇంజెక్షన్ ఇవ్వాలని నిర్ణయించింది. మరోవైపు శ్రీనగర్?లో రూ.1667 కోట్లతో ఎయిర్?పోర్ట్ నిర్మాణానికి, రూ.1667 కోట్లతో అహ్మదాబాద్ మెట్రో విస్తరణకు ఆమోదం తెలిపింది. అలాగే విద్యుత్ రంగంలో సంస్కరణలు చేపట్టాలని నిర్ణయించింది.

**కేరళన్, కేరళైట్ పదాల మాటేమిటి?**

కేరళ పేరును కేరళంగా మార్చడంపై కాంగ్రెస్ నేత శశిథరూర్ తనదైన రీతిపై స్పందించారు. రాష్ట్రం పేరును మారిస్తే అక్కడి ప్రజలను పిలిచే 'కేరళైట్?', 'కేరళన్?' లాంటి పదాల పరిస్థితి ఏమిటని సరదాగా ప్రశ్నించారు. 'కేరళం' వాసులను ఇకపై ఏమని పిలవాలి? అని చమత్కరించారు. వాస్తవానికి దీనిని కేబినెట్ నిర్ణయానికి ముందే ఎక్స్? వేదికగా ఆయన ఓ పోస్టు పెట్టారు. "ఇదంతా మంచిదే. కానీ ఇంగ్లీష్? మాట్లాడే మనలాంటి వారికి కోసం, భాషకు సంబంధించిన ఓ ప్రశ్న వేస్తాను. కేరళ ప్రజలను 'కేరళైట్'?, 'కేరళన్'? అనే పదాలతో పిలుస్తారు. రాష్ట్రం పేరును కేరళం అని మారిస్తే, అప్పుడు అక్కడి ప్రజలను 'కేరళమైట్' అంటారు. ఇదోదే సూక్ష్మజీవి పేరులా ఉంది. ఇక 'కేరళమియన్?' అంటే ఏదో అరుదైన ఖనిజం పేరులా అనిపిస్తోంది. ఈ పేరు మార్పు వల్ల పుట్టుకొచ్చే కొత్త పదాల కోసం కేరళ ముఖ్యమంత్రి ఓ పోటీని నిర్వహించాలేమో!"

**రాజాజీ విగ్రహం ఏర్పాటుపై హర్షం**

మరోవైపు సోమవారం రాత్రి శశిథరూర్?, రాష్ట్రపతి భవన్?లో సి.రాజగోపాలాచారి (రాజాజీ) విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. భారత్ గణతంత్ర రాజ్యంగా మారకముందు, (రాష్ట్రపతి పదవి ఏర్పడక ముందు) గవర్నర్ జనరల్‌గా పనిచేసిన ఏకైక భారతీయుడు రాజాజీ అని ఆయన గుర్తు చేశారు. విద్యార్థి దశ నుంచే ఆయన స్వతంత్ర పార్టీ సిద్ధాంతాలకు తాను బలమైన మద్దతుదారు డనని చెప్పారు. ప్రభుత్వ జోక్యం వంటగది, పడకగది, గ్రంథాలయాల వరకు ఉండకూడదనే ఆయన దృఢమైన భావాలను శశిథరూర్ కొనియాడారు. నేడు ఆయనను అనుసరించేవారు తక్కువ మంది ఉండడం విచారకరమని వ్యాఖ్యానించారు.

# రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా అమెరికాతో ట్రేడ్ డీల్

యుద్ధ నిర్ణయాల నుంచి అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల వరకు అన్ని అంశాల్లో ప్రధాని నరేంద్ర మోదీ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశ భద్రత, రైతుల ప్రయోజనాలు, పార్లమెంటరీ వ్యవస్థ అన్నీ ప్రమాదంలో పడుతున్నాయని అన్నారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్ వేదికగా జరిగిన రైతు మహాచౌపాల్ సభలో పాల్గొన్న రాహుల్, ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేశారు.

**ప్రధాని స్పందించలేదు: రాహుల్**

మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణే తన పుస్తకంలోని చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించిన రాహుల్, చైనా ట్యాంకులు సరిహద్దుల్లోకి వచ్చినప్పుడు ఆదేశాల కోసం రక్షణ మంత్రికి ఫోన్ చేసినా స్పందన రాలేదని నరవణే రాశారని చెప్పారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఎవరూ స్పందించలేదని ఆయన పేర్కొన్నారని తెలిపారు. చివరికి యుద్ధ నిర్ణయం ప్రధాని తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, అప్పటి ప్రధాని స్పందించలేదని, ఆర్మీ చీఫ్‌ను ఒంటరిగా వదిలేశారని రాహుల్ వ్యాఖ్యానించారు. యుద్ధం చేయాలా వద్దా అన్నది రాజకీయ నిర్ణయమని, అది సైన్యానికి మోపలేమని స్పష్టం చేశారు.

**వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేలా అమెరికాతో ఒప్పందం!**

ఇక ఇండో-- యూఎస్ ట్రేడ్ ఒప్పందంపై కూడా ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికాతో కుదిరిన ఈ ఒప్పందం రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకమని, వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేలా ఉందని చెప్పారు. ఐదు నెలల పాటు



వ్యవసాయ ఉత్పత్తుల అంశం కారణంగా ఈ ఒప్పందం నిలిచిపోయిందని, రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రభుత్వం కూడా అంగీకరించలేదని పేర్కొన్నారు. అయినప్పటికీ ప్రధాని నరేంద్ర మోదీ పార్లమెంట్ నుంచి బయటకు వెళ్లి నేరుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్?కు ఫోన్ చేసి ఒప్పందానికి సిద్ధమని చెప్పారని ఆరోపించారు.

**ఎప్‌స్టీన్ ఫైళ్ల వెనుక అనుమానాలు**

"నాలుగు నెలలు ఏమీ జరగలేదు. ఒక్కసారిగా ప్రధాని కాల్ చేసి రైతులను అమ్మేశారు. గార్మెంట్ రంగాన్ని కూడా నష్టపరిచారు. దేశ డేటాను అమెరికాకు అప్పగించారు" అంటూ విమర్శించారు. ఈ ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని ప్రధానికి సవాల్ విసిరారు. అమెరికాలో ఎప్?స్టీన్? కేసుకు సంబంధించిన లక్షల ఫైళ్లు ఉన్నాయని, అవి వెలుగులోకి రాకపోవడం వెనుక కూడా అనేక అనుమానాలు ఉన్నాయని రాహుల్ అన్నారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా ఎక్కడ చూసినా అదానీ పేరే వినిపిస్తోందని, ఆ సంస్థ కేవలం కంపెనీ కాదని, బీజేపీ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలా మారిందని ఆరోపించారు. "అమెరికా సుప్రీం కోర్టు నిర్ణయం తర్వాత ఇతర దేశాలు యూఎస్?తో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసుకోవాలని నిర్ణయించు కున్నాయి. కానీ ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారు. ఈ వేదిక నుంచి నేను మోదీని సవాలు చేస్తున్నా. అమెరికా సుప్రీంకోర్టు ఈ ఒప్పందంపై తీర్పు ఇచ్చిన తర్వాత, అమెరికాతో ఒప్పందాన్ని రద్దు చేయండి. ట్రంప్ ఒత్తిడి కారణంగా ఆయన ఒప్పందాన్ని రద్దు చేయలేరు. భారత్?లో అత్యధిక జనాభా, అత్యధిక డేటా ఉంది. కానీ ప్రధాని మోదీ మన డేటా మొత్తాన్ని అమెరికాకు ఇచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీపై ఒత్తిడి లేకపోతే, ఆయన ఇలా చేసి ఉండేవారు కాదు. తన ఇమేజ్‌ను, రాజకీయ భవిష్యత్తును కాపాడుకోవడానికి ఆయన భారతదేశాన్ని అమ్మేశారు" అని రాహుల్ ఆరోపించారు.

**ప్రజలతో కలిసి పోరాటం**

పార్లమెంటరీ వ్యవస్థపై కూడా రాహుల్ గాంధీ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఏడాది తొలిసారి లోక్‌సభ ప్రతిపక్ష నేతకు సభలో మాట్లాడే అవకాశం ఇవ్వలేదని తెలిపారు. లోక్‌సభ లో ప్రసంగం ప్రారంభించగానే అడ్డుకున్నారని, తన మాట వినిపించనివ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ప్రయోజనాలు, జాతీయ భద్రత, ప్రజాస్వామ్య వ్యవస్థ అంశాల్లో కేంద్రం బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. దేశ ప్రయోజనాల కంటే వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాలు ముందుకు రావొద్దని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో ప్రజలతో కలిసి పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు.

# చైనా జే-20కి చెక్...

భారత వాయుసేన (ఐఏఎఫ్) తన సామర్థ్యాన్ని మరింత పటిష్టం చేసుకునే దిశగా కీలక యోచనలు చేస్తోంది. ఇటీవలే జరిగిన 'ఆపరేషన్ సిందూర్' తర్వాత, రష్యాకు చెందిన ఐదో తరం స్టెల్త్ ఫైటర్ జెట్ 'సుఖోయ్ ఎస్‌యూ-57' కొనుగోలుపై రక్షణ వర్గాల్లో చర్చలు మళ్లీ ఊపందుకున్నాయి. చైనా, పాకిస్థాన్ నుంచి ఎదురయ్యే సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేందుకు ఈ అత్యాధునిక యుద్ధ విమానాలను సమకూర్చుకోవాలని భారత్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఈ ఒప్పందం కార్యరూపం దాల్చితే, వాయుసేన సుమారు 40 ఎస్‌యూ-57 జెట్లను ఆర్డర్ చేసే అవకాశం ఉందని సమాచారం. గత ఏడాది పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ వాయుసేనతో జరిగిన గగనతల పోరాటాలు భారత రక్షణ వ్యూహకర్తలకు కొత్త పాఠాలు నేర్పాయి. ఆధునిక యుద్ధ తంత్రంలో ఫైటర్ జెట్లు నేరుగా తలపడే డాగ్‌ఫైట్ కన్నా, శత్రువు కంటపడకుండా దాడి చేసే స్టెల్త్ టెక్నాలజీకే ప్రాధాన్యత పెరిగిందని స్పష్టమైంది. ఈ నేపథ్యంలో, రాడార్లకు చిక్కని ఐదో తరం యుద్ధ విమానాల ఆవశ్యకతను ఐఏఎఫ్ గుర్తించింది. ఇప్పటికే చైనా జే-20 పేరుతో సొంతంగా స్టెల్త్ ఫైటర్‌ను అభివృద్ధి చేసింది. భవిష్యత్తులో ఈ టెక్నాలజీ పాకిస్థాన్‌కు కూడా అందే అవకాశం ఉందన్న ఆందోళనల నేపథ్యంలో, భారత్ వేగంగా స్పందించాల్సిన అవసరం ఏర్పడింది.

**ఎస్‌యూ-57 ప్రత్యేకతలు ఏంటి?**

రష్యా అభివృద్ధి చేసిన ఎస్‌యూ-57 ఒక శక్తివంతమైన ఐదో తరం మల్టీరోల్ స్టెల్త్ ఫైటర్. శత్రు రాడార్లను ఏమార్చేలా ప్రత్యేకమైన ఎర్‌ఫ్రేమ్ డిజైన్, రాడార్ తరంగాలను శోషించుకునే మెటీరియల్స్‌తో దీనిని నిర్మించారు. సూపర్‌క్రూయిజ్



సామర్థ్యం (ఆఫ్టర్‌బర్నర్ అవసరం లేకుండానే సూపర్‌సానిక్ వేగంతో ప్రయాణించడం), అడ్వాన్స్‌డ్ సెన్సార్ ఫ్యూజన్ వంటి అత్యాధునిక ఫీచర్లు ఇందులో ఉన్నాయి. గగనతలం నుంచి గగనతలానికి, భూమిపైకి క్షిపణులను ప్రయోగించే సత్తా దీని సొంతం.

**మధ్యంతర పరిష్కారంగానే..**

భారత్ సొంతంగా 'అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్' (ఏఎంసీఏ) పేరుతో ఐదో తరం ఫైటర్ జెట్‌ను అభివృద్ధి చేస్తోంది. అయితే దీని తొలి ప్రయోగాత్మక ఫ్లైట్ 2028-29లో జరిగి, 2035 నాటికి గానీ వాయుసేనలోకి పూర్తిస్థాయిలో చేరే అవకాశం లేదు. ఈ సుదీర్ఘ కాలంలో ఏర్పడే వ్యూహాత్మక అంతరాన్ని పూడ్చడానికే ఎస్‌యూ-57 జెట్లను ఒక 'బ్రిడ్జింగ్' పరిష్కారంగా భారత్ చూస్తోంది. గత ఏడాది జరిగిన ఏరో ఇండియా 2025లో రష్యా ఈ విమానాన్ని ప్రదర్శనకు ఉంచింది. అయితే, ప్రస్తుతానికి ఈ కొనుగోలుపై ఎలాంటి అధికారిక ఒప్పందం జరగలేదని, కేవలం చర్చల దశలోనే ఉందని రక్షణ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

## ఘనంగా ఎమ్మార్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ రాష్ట్ర సమావేశం

సమాజంలో మానవ హక్కుల పరిరక్షణకు, అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి

హ్యూమన్ రైట్స్ సంస్థ సభ్యులు, చైర్మన్ లు కలిసి కట్టుగా పని చేయాలి.

సంస్థ జాతీయ అధ్యక్షులు గుండారెడ్డి, మల్లికార్జునరెడ్డి..

తెలంగాణ రాష్ట్ర రంగారెడ్డి జిల్లా చైర్మన్ గా బంటు నారాయణ..




**చేవెళ్ల,ఫిబ్రవరి 24 (గ్లోబ్ న్యూస్)** గుంటూరు నగరంలో ఆదివారం నిర్వహించిన ఎమ్మార్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ రాష్ట్ర సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం గుంటూరు జిల్లా చైర్మన్ షేక్.మహమ్మద్ సుభాని ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా సంస్థ జాతీయ అధ్యక్షులు గుండారెడ్డి, మల్లికార్జునరెడ్డి జాతీయ బోర్డు ఆఫ్ డైరెక్టర్ రోడ్డా.తిరుపతయ్య జాతీయ జాయింట్ సెక్రటరీ విష్ణు సాయి రామ్ ఏపీ అండ్ తెలంగాణ చైర్మన్ రోడ్డా.రవణమ్మ పాల్గొన్నారు.ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ అండ్ తెలంగాణ రాష్ట్ర నుండి రంగారెడ్డి జిల్లా చైర్మన్ గా బంటు నారాయణకు,సంస్థ జాతీయ అధ్యక్షులు గుండారెడ్డిమల్లికార్జున రెడ్డి, ఎమ్మార్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ గా నియామక పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో కర్ర.నాగిరెడ్డి,పి. ఎల్.శ్రీనివాసరావు,సుధీర్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి వివిధ జిల్లాల చైర్మన్ లు పాల్గొన్నారు. ఆదివారం జరిగిన యం.ఆర్. మానవ హక్కులు మరియు అవినీతి వ్యతిరేక అసోసియేషన్ సంబంధించి అన్ని జిల్లాల చైర్మన్ లకు కీలక దిశ, నిర్దేశాలు చేయడం జరిగింది. .ఈ సమావేశంలో జిల్లా చైర్మన్లకు నియమిస్తూ అధికారిక నియామక పత్రాలను జాతీయ అధ్యక్షులు గుండారెడ్డి మల్లికార్జున రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో మానవ హక్కుల పరిరక్షణకు, అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని, జిల్లాలో సంస్థ మరింత బలోపేతం చేయాలని, బాధితులకు న్యాయం చేకూర్చడంలో హ్యూమన్ రైట్స్ సంస్థ సభ్యులు, చైర్మన్ లు కలిసి కట్టుగా పని చేయాలని, ఆకాంక్షించారు.జిల్లాలో మానవ హక్కుల ఉల్లంఘనలు జరగకుండా చూడాలని, అవినీతిపై రాజీలేని పోరాటం చేయాలని పేర్కొన్నారు. అనంతరం గుంటూరు జిల్లా చైర్మన్ షేక్.మహమ్మద్ సుభాని ఏర్పాటు చేసిన విందు భోజనం అనంతరం , స్టేట్ ఇంచార్జి లు,వివిధ జిల్లా ల చైర్మన్ లు జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు గుండారెడ్డి మల్లికార్జున రెడ్డిని పూల బొకే అందజేసి, శలవతో తో సన్మానించడం జరిగింది. ఈ సమావేశంలో సంస్థకు చెందిన పలువురు జాతీయ, రాష్ట్ర స్థాయి ప్రతినిధులు, సభ్యులు,కార్యదర్శి లు, లీగల్ అడ్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా అతిపెద్ద యుద్ధనౌకలో వింత కష్టాలు...

మధ్యప్రాచ్యంలో ఇరాన్‌తో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరిన వేళ, అమెరికా తన సైనిక శక్తిని పెద్ద ఎత్తున మోహరిస్తోంది. అయితే, ఈ కీలక సమయంలో ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత ఖరీదైన విమాన వాహక నౌక యూఎస్ఎస్ జెరాల్డ్ ఆర్ ఫోర్డ్ ఊహించని సమస్యలతో సతమతమవుతోంది. యుద్ధ సన్నాహాల కంటే ఎక్కువగా.. నౌకలోని మరుగుదొడ్ల వ్యవస్థ విఫలమవడం సుమారు 5,000 మంది సిబ్బందికి నరకం చూపిస్తోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో, మధ్యప్రాచ్యంలో సైనిక శక్తిని ప్రదర్శించేందుకు ఈ నౌకను రంగంలోకి దించారు. గత ఏడాది జూన్‌లో సముద్రంలోకి వచ్చిన ఈ నౌక మోహరింపును ఇప్పటికే రెండుసార్లు పొడిగించారు. దీంతో సిబ్బంది దాదాపు 8 నెలలుగా సముద్రంలోనే విధులు నిర్వర్తిస్తున్నారు. సాధారణంగా శాంతికాలంలో ఆరు నెలలకు మించి డెప్లాయ్‌మెంట్ (మోహరింపు) ఉండదు. ఇది మరో 11 నెలల వరకు కొనసాగితే, అమెరికా నేవీ చరిత్రలోనే అత్యంత సుదీర్ఘమైన నిరంతర డెప్లాయ్‌మెంట్‌గా రికార్డు సృష్టిస్తుందని రిటైర్డ్ రియర్ అడ్మిరల్ మార్క్ మాంట్‌గోమరీ వాల్ స్ట్రీట్ జర్నల్‌కు తెలిపారు. సుమారు 13 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.1.1 లక్షల కోట్లు) భారీ వ్యయంతో నిర్మించిన ఈ నౌకలో ఏర్పాటు చేసిన వాక్యూమ్ ఆధారిత ప్లంబింగ్ వ్యవస్థే ప్రధాన సమస్యగా మారింది. ఇందులో దాదాపు 650 టాయిలెట్లు ఉన్నాయి. ఏదైనా ఒక టాయిలెట్‌లో సమస్య వస్తే, ఆ సెక్షన్‌లోని అన్ని టాయిలెట్లు పనిచేయకుండా పోతున్నాయి. టీ-షర్టులు, తాళ్లు వంటి వస్తువులు పైపుల్లో ఇరుక్కుపోవడం, కొన్నిసార్లు టాయిలెట్ విడిభాగాలు ఊడిపోవడం వంటి కారణాలతో ఈ వ్యవస్థ తరచూ మొరాయిస్తోంది. జనవరిలో ఎన్‌పీఆర్ రిపోర్ట్ ప్రకారం, ఈ సమస్యలు మరింత తీవ్రమయ్యాయని తెలుస్తోంది. ఈ సాంకేతిక సమస్యల పరిష్కారానికి నావికా సిబ్బంది రేయింబవళ్లు శ్రమిస్తున్నారు. లీక్‌లను అరికట్టేందుకు కొందరు సిబ్బంది రోజుకు 19 గంటల వరకు పనిచేస్తున్నట్లు సమాచారం. డెప్లాయ్‌మెంట్ గడువును పదేపదే పొడిగించడంతో సిబ్బంది శారీరకంగా, మానసికంగా తీవ్ర అలసటకు గురవుతున్నారు. నెలల తరబడి కుటుంబాలకు దూరంగా ఉండటం వారిని మరింత కుంగదీస్తోంది. నౌక కదలికలను రహస్యంగా ఉంచే 'ఘోస్ట్ మోడ్' కారణంగా బయటి ప్రపంచంతో సంప్రదింపులు కూడా పరిమితమయ్యాయి. ఈ ఒత్తిడితో విసిగిపోయిన కొందరు నావికులు, ఈ డ్యూటీ ముగిసిన వెంటనే నేవీని విడిచిపెట్టాలని భావిస్తున్నట్లు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో యూఎస్ఎస్ అబ్రహం లింకన్‌తో పాటు జెరాల్డ్ ఫోర్డ్ కూడా చేరడంతో రెండు విమాన వాహక నౌకలు మోహరించినట్లు అయింది. ఈ అంతర్గత సమస్యలు సిబ్బంది నైతిక స్థైర్యంపై ప్రభావం చూపుతున్నప్పటికీ, నౌక యుద్ధ సామర్థ్యంపై ఎలాంటి ప్రభావం లేదని అధికారులు చెబుతున్నారు.

## 'జయలలిత జయంతికి గుడ్‌న్యూస్'

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత జయంతి వేళ ఆమె స్నేహితురాలు, అన్నాడీఎంకే బహిష్కృత నాయకురాలు వీకే శశికళ కీలక ప్రకటన చేశారు. జయలలిత జయంతి వేడుకలకు ముందు శుభవార్త వస్తుందని వ్యాఖ్యానించారు. అన్నాడీఎంకే నుంచి బహిష్కరణకు గురైన నేపథ్యంలో శశికళ కొత్త రాజకీయ పార్టీని ప్రారంభిస్తారని గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో శశికళ తాజాగా చేసిన వ్యాఖ్యలకు రాజకీయ ప్రాధాన్యం ఏర్పడింది. జయలలితకు నివాళులర్పించిన అనంతరం శశికళ చేసిన వ్యాఖ్యలు తాను కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయబోతున్నానని ఆమె పరోక్షంగా సంకేతాలు ఇచ్చినట్లు అయ్యింది. ఫిబ్రవరి 24 (మంగళవారం) తమిళనాడు మాజీ సీఎం జయలలిత జయంతి. ఈ క్రమంలో శశికళ అన్నాడీఎంకే వ్యవస్థాపకుడు, మాజీ సీఎం ఎంజీ రామచంద్రన్, జయలలిత స్మారక మందిరాల వద్ద పుష్పగుచ్ఛాలు పెట్టి నివాళులర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తన రాజకీయ అరంగేట్రం గురించి శశికళ పరోక్షంగా సంకేతాలు ఇచ్చారు. "ఈ రోజు అమ్మ (జయలలిత) పుట్టినరోజు సందర్భంగా ఒక కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ఆ కార్యక్రమంలో శుభవార్త వస్తుంది. " అని వ్యాఖ్యానించారు.

**పార్టీ నుంచి సస్పెండ్**

మాజీ సీఎం జయలలిత 2016 డిసెంబర్‌లో మరణించడంతో, అప్పట్లో ఆమె నెచ్చెలి శశికళ అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి బాధ్యతలు చేపట్టారు. అంతలోనే శశికళ అక్రమాస్తుల కేసులో జైలుకు వెళ్లారు. దీంతో ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. కాగా, తమిళనాడులో మరికొద్ది నెలల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఫిబ్రవరి నెల ప్రారంభంలో శశికళ చెన్నైలో తన మద్దతుదారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శశికళ సన్నిహితుడు అరసన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాము చిన్నమ్మతోనే (శశికళ) ఉన్నామని, ఆమెకు అండగా నిలుస్తామని అరసన్ అన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో శశికళ ఏ నిర్ణయం తీసుకున్నా తాము అందుకు కట్టుబడి

# రాష్ట్ర బడ్జెట్ అంచనాలకు దూరంగా కేంద్ర గ్రాంట్లు

-మొదటిపేజీ తరువాయి

నిధులు ఇస్తూ ఉంటుంది. దాంతో పాటు స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలకు కూడా కేంద్రం నుంచి గ్రాంట్లు వస్తుంటాయి. రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణలో ఉండే యూనివర్సిటీలు, పరిశోధనా సంస్థలు, తదితరాలకు ఈ రూపంలో నిధులు ఇస్తారు. వివిధ రకాలుగా వచ్చే గ్రాంట్ల మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఏటా బడ్జెట్?లో పొందుపరుస్తారు. ఆర్థిక సంవత్సరంలో కేంద్రం నుంచి గ్రాంట్ల రూపంలో ఏ మేరకు వచ్చే అవకాశం ఉందో అంచనా వేసి, బడ్జెట్ ప్రతిపాదనలను సిద్ధం చేస్తారు. గ్రాంట్ల విషయంలో అంచనాలకు చాలా దూరంగా ఉంటోంది. బడ్జెట్?లో అంచనా వేసే మొత్తంలో మూడో వంతు కూడా కేంద్రం నుంచి రావడం లేదు.




### బడ్జెట్‌లో గ్రాంట్లు సగానికి తగ్గింపు

2021-22 బడ్జెట్?లో అంచనా వేసిన గ్రాంట్ల మొత్తం రూ.38,669 కోట్లు కాగా, కేంద్రం నుంచి అందులో 22 శాతం మేర రూ.8,619 కోట్లు రాష్ట్రానికి వచ్చాయి. 2022-23లో గ్రాంట్ల రూపంలో రూ.41,002 కోట్లు వస్తాయని అంచనా వేశారు. కానీ కేంద్రం నుంచి వచ్చిన మొత్తం రూ.13,179 కోట్లు మాత్రమే. అంచనాలో 32 శాతంగా ఉంది. 2023-24 లో అంచనా వేసిన గ్రాంట్ల మొత్తం రూ.41,259 కోట్లు అయితే, కేంద్రం నుంచి అందులో 23 శాతం మేర రూ.9,729 కోట్లు వచ్చాయి. 2024-25 బడ్జెట్?లో గ్రాంట్ల అంచనాను సగానికి తగ్గించారు. రూ.21,636 కోట్ల అంచనా వేస్తే కేంద్రం అందులో 36 శాతం రూ. 7,913 కోట్లు రాష్ట్రానికి ఇచ్చింది. బడ్జెట్?లోనే భారీగా తగ్గించినప్పటికీ వచ్చిన మొత్తం కనీసం 40 శాతం కూడా దాటలేదు.

### రాష్ట్రాలకు గ్రాంట్ల రూపంలో నిధులు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 బడ్జెట్?లో కూడా గ్రాంట్ల అంచనా పరిమితంగానే ఉంది. రూ.22,782 కోట్లు కేంద్రం నుంచి గ్రాంట్ల రూపంలో వస్తాయని అంచనా వేస్తే జనవరి నెలాఖరు వరకు అందులో కేవలం 18 శాతానికి పైగా రూ.4,213 కోట్లు మాత్రమే వచ్చాయి. మిగిలిన రెండు నెలల్లో ఏ మేరకు వస్తాయో చూడాలి. ఇటీవల కేంద్ర బడ్జెట్ సందర్భంగా 16వ ఆర్థిక సంఘం నివేదికను ప్రవేశపెట్టారు. రానున్న ఐదు ఆర్థిక సంవత్సరాలు ఆ నివేదిక ప్రకారమే రాష్ట్రాలకు గ్రాంట్ల రూపంలో నిధులు రానున్నాయి. ఈసారి ఆర్థిక సంఘం కొన్ని మార్పులు, చేర్పులు చేసింది. వివిధ రూపాల్లో రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉన్న నిధులకు సంబంధించి ప్రభుత్వానికి స్పష్టత వచ్చింది. వాటన్నింటిని పరిగణలోకి తీసుకొని బడ్జెట్?లో కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్ల మొత్తాన్ని పొందుపరచనున్నారు.

# రేవంత్ రెడ్డీ గుర్తుపెట్టుకో.. నువ్వు చిప్పకూడు తినే సమయం కచ్చితంగా వస్తది

-మొదటిపేజీ తరువాయి

చేసుకుందని కేటీఆర్ ఆరోపించారు. ఆదేమని ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించిందని విమర్శించారు. క్యాతన్‌పల్లిలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలో జరిగిన అక్రమాన్ని ప్రశ్నించినందుకు బాల్క సుమన్‌ను జైల్లో పెట్టారని మండిపడ్డారు. 'రేవంత్ రెడ్డీ గుర్తుపెట్టుకో.. నువ్వు మళ్లీ చిప్పకూడు తినే సమయం కచ్చితంగా వస్తుంది' అని ముఖ్యమంత్రిని హెచ్చరించారు.
కేటీఆర్ ఇంకా మాట్లాడుతూ.. 'కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాయి, బీఆర్ఎస్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేశారు. కొన్ని మున్సిపాలిటీల్లో ప్రజాతీర్పును అపహాస్యం చేసేలా వ్యవహరించారు. మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. 22 చోట్లకుగానూ 14 స్థానాల్లో గెలుపుతో స్పష్టమైన మెజారిటీ వచ్చింది. కాంగ్రెస్ పార్టీ ఏడు స్థానాల్లో మాత్రమే గెలిచినా అధికార దాహంతో ప్రజాతీర్పును అపహాస్యం చేసింది. సీఎం, స్థానిక మంత్రి సూచనలకు అనుగుణంగా అధికారులు వారికి తొత్తులుగా మారి ప్రజాతీర్పును ఎగతాళి చేశారు' అని మండిపడ్డారు. 'మరికొన్ని మున్సిపాలిటీలలోనూ ఇదే రీతిన వ్యవహరించారు. మహిళా కౌన్సిలర్లపై అసభ్యంగా ప్రవర్తించినా కనీసం మంత్రి స్పందించలేదు. దేశ చరిత్రలో ఇంత ఘోరమైన రాజకీయం లేదు. బాల్క సుమన్‌ను ఇక్కడ జైలులో ఉంచి వారి డ్యూటీకి ఆటంకం కలిగించారు. మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పోలీసులను బూతులు తిట్టినా కేసు పెట్టలేదు. బీజేపీ ఎంపీ అరవింద్ పోలీసులను తిట్టినా కేసులు పెట్టలేదు. అధికార పార్టీ ప్రజాతీర్పును అపహాస్యం చేస్తుంటే.. ప్రశ్నించిన మా పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టారు. మూడు కోట్ల ఆఫర్ ఇచ్చినా మా కౌన్సిలర్లు లొంగలేదు. సీపీఐ కౌన్సిలర్లు సైతం నిబద్ధతతో




ఉన్నారు. పొత్తుధర్మాన్ని పాటిస్తున్నారు' అని కేటీఆర్ చెప్పారు. 'బాల్క సుమన్‌ను జైలులో పెట్టారు. ఆయనకు జైలు కొత్త కాదు. ఆరు నెలలు వివిధ సందర్భాల్లో జైలులో ఉన్నారు. జైలులో పెడితే భయపడతారనుకుంటే పొరపాటే. రేవంత్ రెడ్డికి మళ్లీ చిప్పకూడు తినే సమయం వస్తుంది. పోలీసులను బూతులు తిడితే కేసులు పెట్టని డీజీపీ బీఆర్ఎస్ నేతలపై మాత్రం కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. తిరిగి రాష్ట్రంలో గులాబి జెండా ఎగురుతుంది. ఏ కలుగులో దాక్కున్నా అరాచకాలు చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదు. రాజ్యాంగాన్ని, చట్టాలను తుంగలో తొక్కుతున్న వారిని వదలం. క్యాతన్ పల్లి, ఇబ్రహీం పట్నం, ఖానాపూర్‌లో వెంటనే ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం' అన్నారు. 'నిజాయితీగా ఎన్నిక జరిగే విధంగా చూడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉంది. అధికారుల ముసుగులో అధికార పార్టీకి వత్తాసు పలికే వారిని వదలం. క్యాతన్‌పల్లిలో మహిళా కౌన్సిలర్లపై అసభ్యంగా వ్యవహరించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మిపై సైతం కేసు పెట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని అగౌరవపరుస్తున్నది. అధికార పార్టీకి ప్రజలు బుద్ధిచెప్పే రోజు వస్తుంది. బాల్క సుమన్‌ను దగ్గరలో ఉన్న జైలులో పెట్టకుండా దూరంగా ఉన్న జైలులో పెట్టి.. దోమలు ఎక్కువగా ఉన్న గదిలో ఉంచి వేధిస్తున్నారు. వీటన్నింటిని గుర్తుపెట్టుకుంటాం' అని వార్నింగ్ ఇచ్చారు.

# అరచేతిలో తెగిన కత్తి కామినేని ఆస్పత్రిలో 'ఛత్రపతి శివాజీ' పాట వినిపిస్తూ సర్జరీ!

ఛత్రపతి శివాజీ చిత్రపటానికి నెత్తుటి తిలకం దిద్దుదామనుకుని ఓ యువకుడు చేతికి గాటు పెట్టుకోవడంలో పొరపాటున అరి చేతికి లోతు గాయమైంది. వేలి నరాలు అరచేతి వరకు తెగిపోయేలా చేసింది. హైదరాబాద్ నగరానికి చెందిన 26 ఏళ్ల యువకుడు ఓ ఈవెంట్?లో భాగంగా ఓ పాఠశాలలో విద్యార్థులకు కల్చరల్? యాక్టివిటీస్?లో భాగంగా ప్రదర్శన ఇస్తున్నాడు. 'శూర్ వీర్' అనే పాటలో శివాజీ చిత్రపటానికి తిలకం దిద్దే ఉద్వేగ భరిత సన్నివేశంలో కత్తితో చేతికి చిన్న గాటు పెట్టి నెత్తుటి తిలకం దిద్దాలని భావించాడు. కానీ కత్తి చాలా పదునుగా ఉండడంతో కుడిచేతి చిటికెన వేలు క్రింది భాగంలో లోతుగా అంటే సగం అరచేతి వరకు తెగింది. చిటికెన వేలు, పక్కన వేలుకు వెళ్లే నరాలు, రక్తనాళాలు కట్? అయ్యి తీవ్ర రక్తస్రావం అయ్యింది. చేతివేళ్లు క్రమంగా స్పర్శ కోల్పోవడంతో పాటు పని చేయలేదు. యువకుడు వెంటనే కామినేని ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకున్నాడు. ఇందుకు సంబంధించిన వివరాలను ఎల్బీనగర్?లోని కామినేని ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ ప్లాస్టిక్ అండ్ రికన్స్ట్రక్టివ్ సర్జన్ డాక్టర్ బి. కృష్ణ చైతన్య వెల్లడించారు.

### ఉద్వేగ భరిత పాటకు

ఎల్బీనగర్ ప్రాంతానికి చెందిన ఓ యువకుడు గత కొన్నేళ్లుగా వృత్తి రీత్యా ప్రైవేట్ స్కూళ్లలో కరాటే ట్రైనర్?గా పని చేస్తున్నాడు. వృత్తి నిర్వహణలో భాగంగా ఈ నెల 14న సాయంత్రం ఒక పాఠశాలలో ప్రదర్శన ఇస్తూ, శూర్ వీర్ అనే ఉద్వేగ భరిత పాటకు శివాజీ చిత్రపటానికి నెత్తుటి తిలకం దిద్దే సమయంలో దురదృష్టవశాత్తు అతడి అర చేతికి లోతైన గాయం అయింది. తీవ్రమైన బ్లీడింగ్?తో వెంటనే కామినేని



ఆస్పత్రి ఎమర్జెన్సీకి వచ్చారు.

### ఆక్సిజన్ శాతం తగ్గిపోయింది

వెంటనే కన్సల్టెంట్ ప్లాస్టిక్ అండ్ రికన్?స్ట్రక్టివ్ సర్జన్ డాక్టర్ కృష్ణ చైతన్య పరిశీలించారు. అతని కుడి చేతి రెండు వేళ్ల కదలికలు పూర్తిగా ఆగిపోయాయి. వేళ్లలోని నరాలు కట్? కావడంతో రెండు వేళ్లలో రక్తం ఆక్సిజన్ శాతం కూడా తగ్గిపోయింది. స్పర్శ సంబంధిత నరాలు కూడా తెగిపోవడంతో రెండు వేళ్లకు ఎలాంటి చలనం లేకుండా పోయింది. వెంటనే అతడిని వైద్యసిబ్బంది ఆపరేషన్ థియేటర్?కు తరలించారు. వేలులోని నరాలు, రక్తనాళాలు, నొప్పి, ఉష్ణోగ్రత వంటి భావనలను మెదడుకు పంపే సున్నితమైన నాళాలు, అలాగే చిన్న వేలుకు రక్తం సరఫరా చేసే దమనులకు సర్జరీ చేసి మరమ్మతు చేశారు.
"ఆపరేటింగ్ మైక్రోస్కోప్ కింద సున్నితమైన రక్తనాళాలు, నరాలను మానవ వెంట్రుక కంటే సన్నని సూచర్?తో కుట్లు వేశాం. ఈ సర్జరీకి సాంకేతికంగా సూపర్ మైక్రో సర్జరీ అంటారు. శస్త్రచికిత్స ప్రారంభించే ముందు, అతడు ఈవెంట్? వేదికపై ఏ పాటకు ప్రదర్శన ఇస్తున్నాడో అడిగి తెలుసుకున్నాం. అతను "శూరవీర్" పాటకు ప్రదర్శన ఇస్తున్నానని, ఆ సంఘటనకు ముందు ఆ పాట తనను భావోద్వేగానికి గురి చేసిందని చెప్పాడు. అందువల్ల, అతని ఆందోళన మొత్తం తగ్గించి, ధైర్యం పెంచేందుకు అదే పాటను ప్లే చేస్తూ సర్జరీని ప్రారంభించాం. శస్త్ర చికిత్స అనంతరం అతను చేతి వేళ్లకు స్పర్శ రావడంతో నొప్పి తెలియడం ప్రారంభమైంది. దీంతో చిన్నవేలులో రక్త ప్రసరణను మళ్లీ పునరుద్ధరించగలిగాం. ఇదంతా ప్రమాదం జరిగిన వెంటనే ఆస్పత్రికి రావడం వల్ల చేతి వేళ్లను కోల్పోకుండా సర్జరీ చేసి పెద్ద ప్రమాదాన్ని నివారించగలిగాం." ఈ రకమైన ప్రమాదాలు జరగడం తరచుగా చూస్తూ ఉంటామని వైద్యులు తెలిపారు. కానీ కొన్ని సందర్భాల్లో ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే శస్త్రచికిత్స అందకపోతే చేతివేళ్లను కోల్పోవాల్సి ఉంటుందన్నారు. అందుకే ప్రమాదాలు జరిగిన వెంటనే ఆస్పత్రికి రావాలని డాక్టర్లు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల తరహాలోనే పరిషత్ ఎన్నికలు

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పరిషత్? ఎన్నికల్లోనూ అదే జోరు, ఉత్సాహాన్ని కొనసాగించేలా మంత్రులంతా ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించినట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం వచ్చే నెల 3 నుంచి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం (జూన్? 2) వరకు ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని చర్చించినట్లు తెలిసింది. ప్రతి ప్రభుత్వ శాఖలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై నివేదిక తయారు చేయాలని సూచించినట్లు తెలిసింది. ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా ఈ కార్యక్రమాలు రూపొందించాలని ముఖ్యమంత్రి సూచించినట్లు పార్టీ వర్గాల సమాచారం.

### మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు

సీఎస్ రామకృష్ణారావు దీనిపై వివరాలను మంత్రివర్గానికి ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ నివేదికలను పరిశీలించి ఎలాంటి కార్యక్రమాలను ఏ రకంగా చేపట్టాలో అధ్యయనం చేయాలని మంత్రులు ఉత్తమ్ ?కుమార్? రెడ్డి, శ్రీధర్ ?బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలతో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. రానున్న మంత్రివర్గ సమావేశానికి ఈ ఉపసంఘం నివేదికను తయారు చేసి ఇవ్వాలని సూచించనట్లు తెలిసింది.

### కేంద్రం సమాధానానికి ఎదురుచూపు

తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి బిల్లులు ఆమోదం పొందినప్పటికీ ఈ బిల్లు చట్టరూపం దాల్చేందుకు రాష్ట్రపతికి చేరింది. బీసీలకు విద్య, ఉద్యోగ, ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్? కల్పించాలనేదే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశం. అయితే దీనికి రాష్ట్రపతి ఇంకా ఆమోదముద్ర వేయలేదు. రాష్ట్ర ప్రభుత్వం దీనిని అమలు చేసేందుకు ప్రయత్నించినా హైకోర్టు స్టే ఇచ్చింది. దీంతో ఈ ప్రక్రియ మరింత కష్టంగా మారింది. ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస పార్టీ సత్తా చాటింది. 84 సీట్లను కాంగ్రెస్? కైవసం చేసుకోగా, బీఆర్?ఎస్? 17 స్థానాలతో సరిపెట్టుకుంది. అయితే బీజేపీ కేవలం ఒకే స్థానంలో విజయం సాధించింది. మరో మూడు చోట్ల స్వతంత్ర అభ్యర్థులు ఛైర్మన్లుగా ఎన్నికయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలకు ఫిబ్రవరి 11న ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల ఫలితాలు వచ్చే సమయానికి 90 స్థానాల్లో వివిధ పార్టీలు స్పష్టమైన మెజారిటీ కనబరచగా, 36 స్థానాల్లో హంగ్? పరిస్థితి నెలకొంది. వివిధ పార్టీల మధ్య పొత్తులు ఏర్పడంతో, స్వతంత్ర అభ్యర్థుల మద్దతు వల్ల చాలా చోట్ల ఛైర్? పర్సన్లు ఎన్నికయ్యారు. ఈ రకంగా మున్సిపాలిటీ ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్? జిల్లా పరిషత్? ఎన్నికల్లోనూ తన బలాన్ని నిరూపించేందుకు అడుగులు వేస్తోంది.

## డీజీపీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు

-మొదటిపేజీ తరువాయి

కరీంనగర్‌లో ఇంటర్ విద్యాభ్యాసం పూర్తి చేశారు. ఇంటర్ చేసేటపుడు విప్లవ రాజకీయాల పట్ల ఆకర్షితులయ్యారు. కరీంనగర్, కోరుట్ల ఆర్ఎస్‌యూ అధ్యక్షుడిగా పనిచేసిన తిరుపతి 1978లో జగిత్యాల జైత్రయాత్రతో ఆకర్షితుడయ్యాడు. అనంతరం1982లో సీపీఐఎంఎల్ పీపుల్స్ వార్‌లో చేరి 1984లో గణపతి సూచనలు చేయగా తిరుపతి, మల్లా రాజిరెడ్డి దండకారణ్యానికి వెళ్లారు.

### సెంట్రల్ మిలిటరీ కమిషన్

మహారాష్ట్ర దండకారణ్యంలో దేవ్‌జీ అజ్ఞాత జీవితం గడిపారని డీజీపీ పేర్కొన్నారు. తిరుపతి గడ్చిరోలి జిల్లా కార్యదర్శిగా దేవ్‌జీ పనిచేశాడని 2001లో సెంట్రల్ కమిటీ కార్యదర్శిగా పదోన్నతి పొందినట్లు తెలిపారు. మావోయిస్టు సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడిగా నియమితులయ్యి 2017లో సెంట్రల్ మిలిటరీ కమిషన్ పూర్తి ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు చేపట్టినట్లు ఆయన వివరించారు. మల్లోజుల వేణుగోపాల్ బయటకు వచ్చాక మావోయిస్టు అధికార ప్రతినిధిగా దేవ్‌జీ వ్యవహరించారని, పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ ఇన్‌ఛార్జ్‌గా దేవ్‌జీ వ్యవహరిస్తున్నారని డీజీపీ వెల్లడించారు.

### రాజిరెడ్డిది మంథని శాస్త్రపల్లి గ్రామం

మల్లా రాజిరెడ్డి సెంట్రల్ కమిటీ సభ్యుడిగా పనిచేస్తున్నారని ఆయన స్వస్థలం పెద్దపల్లి జిల్లా మంథని మండలం శాస్త్రపల్లి గ్రామమని తెలిపారు. మల్లా రాజిరెడ్డిది వ్యవసాయ కుటుంబ నేపథ్యమన్న డీజీపీ 1975లో పెళ్లి తర్వాత భార్య రత్నమ్మతో అజ్ఞాతంలోకి వెళ్లారన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో 1998లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో రత్నమ్మ చనిపోయారని అన్నారు. మల్లా రాజిరెడ్డి 1974లో ఆర్ఎస్‌యూలో చేరి కిషన్‌జీ మావోయిస్టు సిద్ధాంతాల పట్ల ఆకర్షితుడయ్యారన్నారు. 1980లో సీపీఐఎంఎల్ పీడబ్ల్యూ ప్రారంభించాక బొగ్గు గనుల ప్రాంతంలో ఉద్యమ నిర్మాణానికి కృషి చేసినట్లు తెలిపారు.

### జైలు నుంచి తప్పించుకుని

1988లో ఆదిలాబాద్ జైలు నుంచి మల్లా రాజిరెడ్డి తప్పించుకున్నారని అక్కడ మంగీ సారథ్యంలో ఈయన పనిచేసినట్లు డీజీపీ తెలిపారు. గడ్చిరోలిలో డివిజనల్ కమిటీ కార్యదర్శిగా పనిచేసిన రాజిరెడ్డి 1987లో దండకారణ్య కమిటీ తొలి కార్యదర్శిగా ఎదిగి 1990లో సెంట్రల్ కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు. 2001లో సౌత్, వెస్ట్ రీజినల్ బ్యూరో ఇన్‌ఛార్జ్‌గా రాజిరెడ్డిని నియమించారని, 2007లో పొలిట్ బ్యూరో సభ్యుడిగా, 2007లో కేరళలో అరెస్టై, 2009లో విడదల్యాయక మళ్లీ అజ్ఞాతవాసం బాట పట్టినట్లు వివరించారు. 2010-16 మధ్య సీవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా, 2017లో ఒడిశా రాష్ట్ర కమిటీ కార్యదర్శి, 2022 నుంచి దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ ఇన్‌ఛార్జ్‌గా పనిచేశారని వెల్లడించారు. "మేం ప్రజల సమస్యలపై వారి తరఫున కలిసి పనిచేస్తాం. పార్లమెంటరీ వ్యవస్థలోకి వెళ్లాలనేది మా ఉద్దేశం కాదు. ప్రజల సమస్యలపై జరిగే పోరాటాలను సంఘటితం చేయడం కోసం చట్ట పరిధిలో పనిచేయాలని లోతుగా ఆలోచించాం. అవకాశం ఉన్నప్పుడల్లా ప్రజల పోరాటాలకు మద్దతుగా నిలబడతామని హామీ ఇస్తున్నాం. మావోయిజం మాత్రం ఎప్పటికీ ముగిసిపోదు. ప్రపంచవ్యాప్తంగా అది అభివృద్ధి చెందుతూనే ఉంటుంది" తెలంగాణ, కేంద్ర ప్రభుత్వాల పునరావాస పథకం ప్రకారం, వీరికి లభించే మొత్తం రూ. 90 లక్షల నగదు బహుమతిని చెక్కుల రూపంలో చెల్లిస్తారు. అలాగే తెలంగాణ పోలీసు శాఖ, తెలంగాణ ప్రభుత్వ పునరావాస పథకం కింద వీరికి లభించాల్సిన అన్ని ప్రయోజనాలను తక్షణమే అందిస్తామని డీజీపీ తెలిపారు.

## రైతుభరోసా 5 సార్లు ఇవ్వాల్సి ఉంటే రెండు సార్లు ఎగనామం.. మీరు దివానా గాళ్లని ఒప్పుకుంటున్నరా రేవంత్ రెడ్డి..?

రైతుభరోసా ఇవ్వకుండా ఉండటానికి మేమేమ్నా దివానాగాళ్లమా అని ఎన్నికల ముందు చెప్పిన ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి.. ఇప్పుడు తాము దివానాగాళ్లమని ఒప్పుకుంటున్నట్టేనా..? అని బీఆర్ఎస్ నాయకుడు, రెడ్కో మాజీ ఛైర్మన్ వై.సతీష్ రెడ్డి ప్రశ్నించారు. ఈ విషయమై ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ బుద్ధి ఏంటో తెలుసు కాబట్టే.. వాళ్లు వస్తే రైతుబంధుకు రాం రాం అంటారని.. ఎన్నికల సమయంలోనే తెలంగాణ జాతిపిత కేసీఆర్ స్పష్టంగా చెప్పారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు అదే పని చేస్తోందని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే ఎకరానికి ఏడాదికి రూ.15వేలు ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి.. రూ.15 వేలు కాదు కదా.. కనీసం కేసీఆర్ ఇచ్చినట్టుగా రూ.10 వేలు కూడా ఇవ్వకుండా ఎగ్గొట్టారని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకు మొత్తం ఐదు సార్లు రైతుభరోసా ఇవ్వాల్సి ఉంటే.. కేవలం ఒకసారి మాత్రమే రైతుభరోసా ఎకరానికి ఏడాదికి రూ.12 వేలు ఇచ్చారన్నారు . 2023-24 యాసంగి రైతుబంధు కోసం కేసీఆర్ సర్కారు నిధులు సమకూర్చి పెట్టి వెళితే.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వాటిని కాంట్రాక్టర్లకు ఇచ్చిందని ఆరోపించారు. డిసెంబర్‌లో ఇవ్వాల్సిన రైతుబంధు.. మే నెల వరకు ఇచ్చారని... అప్పుడు కూడా లోక్ సభ ఎన్నికలు ఉండటంతో ఇచ్చారని చెప్పారు. 2024 వానాకాలం పూర్తిగా ఎగ్గొట్టారని తెలిపారు. ఇక 2024-25 యాసంగికి మూడెకరాల వరకు ఇచ్చి మిగతా వారికి ఎగ్గొట్టారని వివరించారు. ఆ తర్వాత 2025 వానాకాలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు లేదా సర్పంచ్ ఎన్నికలు పెట్టాలనే ఉద్దేశంతో మొటిసారి రైతుభరోసా ఇచ్చారన్నారు. ఇప్పుడు యాసంగి పంటకు వచ్చే సరికి మళ్లీ ఎగనామం పెట్టారని అన్నారు. దానికి కూడా శాటిలైట్ సర్వే అని.. సాగు చేసిన వారికే రైతు భరోసా అని కొర్రీలు పెట్టడంపైనా వై.సతీష్ రెడ్డి మండిపడ్డారు.

# సంపాదకీయం

## గాల్గోటియా వివాదం భారత ప్రతిష్టకు మచ్చ!

న్యూఢిల్లీలో ఫిబ్రవరి 16-20 మధ్య నిర్వహించిన అంతర్జాతీయ సదస్సు భారత ఏఐ ప్రతిష్టను ప్రపంచానికి చాటే అవకాశంగా నిలిచింది. అయితే స్టాల్‌లో ప్రదర్శించిన రోబోటిక్ డాగ్ వివాదం దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసి, ఏఐ పరిశోధనల నైతికతపై ప్రశ్నలను లేవనెత్తింది. 'భద్రమైన, నైతికమైన, మానవకేంద్రిత ఏఐ' అనే నినాదంతో జరిగిన ఈ సమ్మిట్ 4వది ఇంతకుముందు మూడు అంతర్జాతీయ సమ్మిట్‌లు యూకే, సియోల్, ప్యారిస్ దేశాల్లో జరిగాయి. దీనికి జాతీయ అంతర్జాతీయ మీడియాలో పెద్ద ఎత్తున ప్రాచుర్యం దక్కింది. ఇందులో అంతర్జాతీయ ఏఐ సమ్మిట్‌లో ప్రభుత్వాలు, అంత ర్జాతీయ సంస్థలు, టెక్ కంపెనీలు, శాస్త్రవేత్తలు, విశ్వ విద్యాలయాలు, పరిశోధన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సమ్మిట్‌లో భాగంగా గాల్గోటియ యూనివర్సిటీ తమ స్టాల్‌లో ఒక ఏఐ ఆధారిత రోబోటిక్ డాగ్‌ను ప్రదర్శించింది. మొదట ఇది తమ యూనివర్సిటీ పరి శోధన ఫలితంగానే తయారుచేశామని దాని పేరు 'ఓరియన్' అని ఆ యూనివర్సిటీ ప్రతినిధి ప్రకటించింది. కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ కూడా తన ఎక్స్ ఖాతా ద్వారా ఇదే విషయాన్ని పోస్ట్ చేశాడు.. దేశ మీడియాలో దీనికి విశేష ప్రాచుర్యం పొందింది. కానీ కొద్ది గంటల్లోనే ఆ రోబో డాగ్ చైనా కంపెనీ తయారు చేసిన కమర్షియల్ ఉత్పత్తి అని దాని పేరు యూనిట్రీ అని వెలుగులోకి వచ్చింది. 3 లక్షల డాలర్లు చెల్లిస్తే ఎవరైనా ఆన్లైన్ ద్వారా కొనుగోలు చేయవచ్చు అని వెలుగులోకి వచ్చింది. దీని తర్వాత సదరు యూనివర్సిటీ అది కేవలం విద్యార్థుల సందర్శనార్థం మాత్రమే పెట్టిందని తమ సంస్థ తయారు చేయలేదని వివరించింది. తామే తయారు చేశామని తప్పుడు సమాచారం ఇచ్చిందన్న కారణంతో తమ యూనివర్సిటీలోని ఒక మహిళ అధ్యాపకురాలని బాధ్యుల్ని చేసింది. అంతర్జాతీయ వేదికపై భారత్ పరువు తీసిందని పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో గ్లోబల్ సమ్మిట్ స్టాల్‌ను గాల్గోటియా యూనివర్సిటీ అర్ధాం తరంగా ముగించుకుంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ గ్లోబల్ సమ్మిట్‌లో ఈ యూనివర్సిటీ చైనా నుండి కొనుగోలు చేసిన రోబోటిక్ డాగ్‌ను తమ యూనివర్సిటీ విద్యార్థులు ఏఐను ఉపయోగించి తయారు చేసినట్టుగా యూనివ ర్సిటీలో 350 కోట్లతో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ ల్యాబ్‌ను స్థాపించినట్టుగా గ్లోబల్ సమ్మిట్ వేదికగా ప్రకటించింది. కరోనా సమయంలో కూడా ధ్వని తరంగాల ద్వారా కరోనా వైరస్‌ను అంతమొందించవచ్చని ఈ యూనివర్సిటీ విద్యార్థి పరిశోధన ద్వారా నిరూపితం అయిందని ప్రకటించి నవ్వుల పాలయ్యింది. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఈ యూనివర్సిటీ విద్యా ర్థులను బీజేపీ తన ఎన్నికల ప్రచారాన్ని కోసం తీవ్రంగా వాడుకుంది. మరి ముఖ్యంగా ఈ ప్రైవేట్ యూనివర్సిటీ యాజమాని సునీల్ గల్గోటియాకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో, బీజేపీ పార్టీతో చాలా సత్సంబంధాలు ఉన్నాయి.. అందుకే వీరిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా కేవలం గ్లోబల్ సమ్మిట్‌లో స్టాల్‌ను ఖాళీ చేయాలని మాత్రమే ఆదేశించారు. బీజేపీ కార్పొరేట్ మతోన్మాద విధానాలను వ్యతిరేకిస్తూ ప్రశ్నిస్తున్న దేశ ప్రజలను దేశద్రోహులుగా, టెర్రరిస్టులుగా, ఉగ్రవాదులుగా, పాకిస్తాన్ చైనా ఏజెంట్లుగా ముద్రలు వేస్తున్న బీజేపీ, కేంద్ర ప్రభుత్వం నేడు అంతర్జాతీయ వేదికపై దేశం పరువు తీసిన గాల్గోటియ యూనివర్సిటీపై ఏ విధమైన చర్యలు తీసు కోకపోవడం నేడు వీరి కపట దేశభక్తిని ప్రశ్నిస్తుంది. దేశంలో విద్యా ప్రవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణ వేగంగా జరుగుతుంది. దేశంలో ఉన్న ప్రతిష్టాత్మక యూనివర్సిటీలకు నిధులు కేటాయించడం లేదు. టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయడం లేదు. ఆ యూనివర్సిటీలలో చదువుకునే విద్యార్థులకు ఫెలోషిప్ స్కాలర్షిప్స్‌లు ఇవ్వడం లేదు. విద్యార్థుల మెదళ్లను కలుషితం చేసేలా మతోన్మాదాన్ని ప్రేరేపించే సిలబస్‌ను తీసుకొస్తున్నారు. మరోవైపు దేశంలో ప్రైవేట్ యూనివర్సిటీలు విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయి. వీటికి తోడు విదేశీ యూనివర్సిటీలు కూడా తీసుకొస్తామ ని పాలకులు పెద్ద ఎత్తున చెబుతున్నారు.. కానీ ప్రభుత్వ యూనివర్సిటీలు పట్టించుకోకపోతే గాల్గోటియ ప్రైవేటు, విదేశీ యూనివర్సిటీలు దేశంలో విచ్చలవిడిగా వస్తే మన దేశ విద్యార్థులకు విద్య దూరమవ్వవడమే కాకుండా అంతర్జాతీయ వేదికల్లో దేశ ప్రతిష్టకు భంగం వాటిల్లుతుందని దానికి ఒక మంచి ఉదాహరణ. గాల్గోటియా పరిణామం కేవలం ఒక యూనివర్సిటీకి సంబంధించిన అంశంగా కాకుండా, భారత ఏఐ పరిశోధనల నైతికత, పారదర్శకతపై ప్రశ్నలను లేవనెత్తింది.

# నిరాదరణ నీడలో అపురూప దేవాలయం

భారతీయ ప్రాచీన సంస్కృతికి, హైందవ సనా తన సాంప్రదాయాలకు పట్టుకొమ్మగా నిలిచి, ప్రధానంగా బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల త్రైమూర్త్య నిలయమై, వరదాయినియై, భక్తి ముక్తి ప్రదాయినియై, పరమ పావనియైన పవిత్ర గోదావరినదీ తీరాన వెలసి, పౌరాణిక, ఐతిహాసిక, చారిత్రిక ప్రాధాన్యత సంతరించుకుని, హిందూ ముస్లిం మత సామరస్యానికి అనాదిగా ప్రతీకగా, దక్షిణ కాశిగా, హరి హర క్షేత్రంగా, నవనారసింహ క్షేత్రాలలో నొకటిగా రాష్ట్రంలో వాసికెక్కి, నిత్య భక్త జన సందడితో, నిరంతర దైవనామ స్మరణలతో విరాజిల్లుతున్న పవిత్ర తీర్థం - ప్రాచీన ధర్మపురి పుణ్య క్షేత్రం. రాష్ట్రంలోనే గాక, వేరెచ్చటనూ లేని విధంగా, ఈక్షేత్రంలో గల దేవాలయాలు, ఒక్కొక్కటి ప్రత్యేక ప్రతిపత్తిని, ప్రత్యేకతను, వైశిష్ట్యాన్ని కలిగియుండడం విశేషం. అలాంటి ఆలయాలలో అత్యంత వైశిష్ట్యాన్ని సంతరించుకుని, పౌరాణిక, చారిత్రక నేపథ్యాన్ని కలిగిన పతివ్రతా శిరోమణి అయిన సత్యవతీ దేవి ఆలయం, ఆ సాధ్వీమణి పాతివ్రత్యానికి నిలువెత్తు సాక్షిభూతంగా నిలిచిన సైకత (ఇసుక) స్థంభం, దేశంలో వేరెక్కడా లేని విధంగా శివ పానవట్టం మీద నారసింహ విగ్రహం కలిగి శివకేశవాద్వైత సాంప్రదాయానికి ప్రతీకయైన అరుదైన విగ్రహాలు నిరాదరణ నీడలో మగ్గుతున్నా యి. ఒకనాడు మహోజ్వలంగా వెలుగొంది సనాతన హిందూ స్త్రీల ధర్మాచరణ సాంప్రదాయంలో భాగంగా, నారీ లోకానికి ఆదర్శమూర్తిగా నిత్య పూజలనందుకున్న సత్యవతీ దేవి ఆదరణ కరువై, నిర్లక్ష్యానికి గురవుతున్నది. వేదవ్యాస విరచి తంగా భావించబడే బ్రహ్మాండ, స్కాందాది పురాణాంతర్గతమైన ధర్మపురి క్షేత్ర మహాత్మ్యం గ్రంథంలో సత్యవతీదేవి పాతివ్రత్య వృత్తాంతం వర్ణించ బడింది. నైమిశారణ్యంలో, శౌనకాది మహర్షులకు, సూత పౌరాణికుడు వివరించిన ప్రకారం, నారద మహర్షి పృథు చక్రవర్తికి చెప్పిన విధంగా, పూర్వము సింధు దేశమును పాలించిన వీరసేనుడను రాజు ఆజ్ఞ ప్రకారం జయుడను ఆయన పురోహితుడు, యుక్త వయస్కు రాలైన రాకుమారికి, సర్వలక్షణ సమన్వితుడైన రాకుమారుని వరునిగా చేయ సంకల్పించి, ఎన్నో దేశాలు తిరిగి చిత్ర పటములు తెచ్చినా, ఆమె మెచ్చకుండిన కారణంగా విసుగు చెంది, మంత్రోపాయము చేత ఒక సర్పమును బంధించి తెచ్చి, పేటిక యందుంచి, కులాచార ప్రకారం, వరుని చూడకయే యుక్త సమయమున వివాహ మాడమని చెప్పి, దేశము వదలి వెడలి పోయెను. వివాహ ముహూర్త సమయంలో పేటిక తెరచి, భయంకర సర్పమును గాంచి, జరిగిన మోసమును గ్రహించి, వచన బద్ధురాలై, రాకుమారి పామునే తన భర్తగా స్వీకరించెను. ఆ సర్పమును కంఠమున ఉత్తరీయము వలె ధరించి, భగవదనుగ్ర హమునకై తీర్థయా త్రల కేగి, పుణ్య క్షేత్రములను తిరుగుతూ, దండకారణ్య మందలి పుణ్యభూమి యగు ధర్మపురికి ఏతెంచి, పవిత్ర గౌతమీ జలా లలో సర్పముతో కూడి స్నానమాచరించెను. తక్షణమే సర్పము దివ్య పురుషునిగా మారెను. ప్రజలందరి సంశయమును తీర్చి, పాతివ్రత్య నిరూపణకై మూడు ముష్టుల ఇసుకను పిడికిలితో పోయగా, ఆ ప్రదేశమందు సైకతము ఇసుక స్థంభముగా మారెను. రాజకుమారి విజయ సత్యవతి యని పాతివ్రత్య మహిమ కారణంగా సార్థక నామధేయురాలు కాగా, ఆ మహాసాధ్వి స్నాన మాచరించిన స్థలము సత్యవతీ కుండము అని నామాంకితయ య్యెను. అనంతర కాలంలో, సత్యవతీ కుండములో స్నాన మాచరించి, ఆమె దర్శనం చేసుకుని, స్థానిక ఇలవేలుపైన శ్రీనృసింహుని మందిరానికి వెళితే, ఒక్కొక్క పాదమున ఒక్కొక్క అశ్వమేద యజ్ఞ ఫలం లభించునట్లు వరములు పొందెనని స్థల పురాణాలు స్పష్టం చేస్తున్నాయి. ఇక చారిత్రిక అంశానికొస్తే స్థానిక ఓరియంటల్ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రాచార్యులు, చారిత్రక పరిశోధకులు, బహుభాషావేత్త డాక్టర్ సంగనభట్ల నర్సయ్య చారిత్రిక పరిశోధనల ఫలితంగా ఇది అపురూపమైన హరిహరనాథ ఆలయంగా భావించ బడుతున్నది. శివ, కేశవులకు అభేదాన్ని పాటించే హరి హర క్షేత్రంలోని ఈఆలయంలో భారతదేశంలో వేరెచ్చటనూ కానరాని విధంగా పానవట్టం మీద నార సింహుని విగ్రహం ఉండడం విశేషం. 11వ శతాబ్దికి చెందిన ఈ ఆలయం మొదట శివాలయమని, తరువాత నారసింహాల యమని, ప్రస్తుతం సత్యవతి అలయమని డాక్టర్ నర్సయ్య పరిశోధన ద్వారా తేల్చి చెప్పారు. ఇక్కడి స్తంభం చాళుక్యుల కాలంనాటి విజయ స్థంభమని పేర్కొన్నారు. ఆరు అడుగుల ఎత్తుగా వితర్దిక కట్టి, దానిపై ఆలయం నిర్మితమైంది. ఆలయ గర్భంనుండి కప్పును చీల్చుకుని అత్యంత ఎత్తుగా నిలిచిన స్థంభము నానుకునే పానవట్టం, దానిపై లింగం స్థానంలో నరసింహుని విగ్రహం ఉంది. దీని పక్కగా పడగ నీడలో లక్ష్మీనారాయణ విగ్రహం ఉంది. కుడిపక్కన నూనె కారుతున్నంత నునుపుగా అమ్మవారి విగ్రహం ఉంది. ఆళ్వారుల విగ్రహాలూ ఉన్నాయి. ఆలయ ప్రవేశంలో రెండు ఆంజనేయస్వామి విగ్రహాలు ఎదురెదురుగా ఉన్నాయి. ద్వారబంధంపై శేషసాయి విష్ణుమూర్తి విగ్రహముంది. ఇంతటి ప్రాధాన్యతను కలిగిన సత్యవతీ ఆలయం తదంతర్గత ఇసుకస్థంభం, ఆలయం లోని అరుదైన విగ్రహాలు ప్రస్తుతం ఆదరణ లేక శిథి లావస్థకు చేరుకున్నాయి. బ్రహ్మపుష్కరిణికి ఎత్తయిన ప్రదేశంలోగల సత్యవతీ ఆలయాన్ని తాజామాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ చొరవ ఫలితంగా, రాష్ట్ర దేవాదాయ శాఖ స్వాధీన పరుచుకుని, శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి అనుబంధంగా జేసి ప్రత్యేక నిధులతో, క్షేత్ర ప్రాధాన్యతను ఇనుమడింప జేస్తూ సనాతన ఆలయాలను పునరుద్ధరించే చర్యలు గైకొనే చర్యలకు శ్రీకారం చుట్టారు. 20లక్షల ప్రత్యేక నిధులతో పునర్నిర్మాణ పనులు మంజూరి అయి టెండర్లు పిలిచారు. సరైన టెండర్లు రానందున పనులు ప్రారంభింప బడ లేదు. ప్రస్తుత రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని...దేవాదాయ శాఖ పక్షాన ప్రత్యేక నిధులతో, ఆలయ జీర్ణోద్ధరణ పనులను వెనువెంటనే చేపట్టే చర్యలు తీసుకోవాలని స్థానికులు ముక్త కంఠంతో విజ్ఞప్తి చేస్తున్నారు.

# సమీకరణలు దిశగా ప్రజాతీర్పు

తెలంగాణ రాజకీయ ప్రస్థానంలో స్థానిక సంస్థల ఎన్నికలు కేవలం పరిపాలనా ప్రక్రియలు మాత్రమే కావు; అవి రాష్ట్ర రాజకీయ దిశను నిర్దేశించే సూచికలు. గ్రామ పంచాయతీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులు ప్రజాస్వామ్యపు పునాది స్థాయిలుగా వ్యవహరిస్తూ ప్రజా అభిప్రాయాన్ని నేరుగా ప్రతిబింబిస్తాయి. ఈ స్థాయిలో వ్యక్తమయ్యే ప్రజా తీర్పు రాష్ట్ర రాజకీయ సమీకరణాలను ప్రభావితం చేసే శక్తి కలిగి ఉంటుంది. అందువల్ల పరిషత్ ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయం రాజకీయ వర్గాల్లో సహజంగానే ఆసక్తిని రేకెత్తిస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత స్థానిక సంస్థల వ్యవస్థను బలోపేతం చేయడం ప్రతి ప్రభుత్వా నికీ ఒక ప్రధాన కార్యసూచిగా నిలిచింది. గ్రామీణాభివృద్ధి, పథకాల వికేంద్రీకరణ, ప్రజాపాలనలో పారదర్శకత? ఇవన్నీ పరిషత్ వ్యవస్థ ద్వారా అమలవుతున్నాయి. మండల పరిషత్, జిల్లా పరిషత్ సంస్థలు అభివృద్ధి పనుల పర్యవేక్షణ, నిధుల వినియోగం, స్థానిక అవసరాల గుర్తింపు వంటి అంశాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయి. అందుకే ఈ ఎన్నికలు సాధారణ రాజకీయ ప్రక్రియల కంటే ఎక్కువ ప్రాధాన్యం సంతరించు కున్నాయి.రాజ్యాంగంలోని 73వ సవరణ ప్రకారం స్థానిక సంస్థలకు ఐదేళ్ల పదవీకాలం నిర్దేశించ బడింది. గడువు ముగిసేలోపు ఎన్నికలు నిర్వహించడం రాష్ట్ర ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధ బాధ్యత. అయితే ఎన్నికల సమయ నిర్ణయంలో రాజకీయ వాతావరణం, పరిపాలనా సిద్ధత, చట్టపరమైన అం శాలు ప్రభావం చూపుతాయి. ఇప్పటికే పరిషత్ ఎన్నికల విషయంలో తీవ్ర జాప్యం చోటు చేసుకుంది. ప్రస్తుతం పరిషత్ ఎన్నికల సమయంపై ప్రభుత్వం సమగ్రంగా ఆలోచి స్తున్నదన్న సంకేతాలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం గ్రామీణాభివృద్ధిని ప్రధాన అజెండాగా ముందుకు తీసుకొచ్చినట్లు ప్రకటిస్తోంది. రైతు సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాల ను ప్రజల ముందుంచి ఎన్నికలకు వెళ్లాలన్న వ్యూహం కనిపి స్తోంది. ముఖ్యంగా బీసీ రిజర్వేషన్ల అంశంలో స్పష్టత వచ్చిన తరువాత ఎన్నికలు నిర్వహించడం రాజకీయపరంగా అను కూల వాతావరణాన్ని సృష్టించ వచ్చని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నట్లు సమాచారం. బీసీ రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో కీలక అంశం. సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, ట్రిపుల్ టెస్ట్ విధానం, సామాజిక వర్గాల జనాభా ఆధారిత డేటా వంటి అంశాలు రిజర్వేషన్ నిర్ణయంలో ప్రభావం చూపుతా యి. రిజర్వేషన్లపై స్పష్టత లేకుండా ఎన్నికలకు వెళ్లడం చట్టపరమైన చిక్కులు తెచ్చిపెట్టే అవకాశం ఉంది. అందువల్ల ప్రభుత్వం ముందుగా చట్టబద్ధ ప్రక్రియలను పూర్తి చేసి, అవసరమైన అధ్యయనాలు, కమిషన్ నివేదికలు, గణాంక ఆధారాలను సిద్ధం చేసి ఎన్నికలకు వెళ్లాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల జరిగిన పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు ప్రభుత్వానికి ఒక రాజకీయ సూచికగా మారాయి. పట్టణాల్లో లభించిన మద్దతు గ్రామీణ ప్రాంతాల్లో ఎంతవ రకు ప్రతిఫలిస్తుందన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్న. గ్రామీణ ఓటరు భావజాలం, వ్యవసాయ పరిస్థితులు, పంటల ధరలు, ఉపాధి హామీ పథకాల అమలు, సంక్షేమ పథకాల చేరువ? ఇవన్నీ పరిషత్ ఎన్నికలపై ప్రభావం చూపే అంశాలు. ప్రభు త్వం ఈ అంశాలపై సమీక్షలు నిర్వహిస్తూ ఎన్నికల సమ యంపై నిర్ణయం తీసుకోవాలని చూస్తోంది. బడ్జెట్ సమావే శాల అనంతరం ఎన్నికలు నిర్వహించడం ద్వారా ప్రభుత్వం తన ఆర్థిక ప్రాధాన్యతలను ప్రజలకు స్పష్టంగా తెలియ జేయగలదని భావిస్తోంది. బడ్జెట్‌లో గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతులు, సాగునీటి ప్రాజెక్టులు, మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతం, యువత ఉపాధి కార్యక్రమాలకు అధిక కేటాయింపులు చేస్తే అది ఎన్నికల ప్రచారంలో ప్రధాన అస్త్రంగా మారే అవకాశం ఉంది. బడ్జెట్ ప్రకటనల ద్వారా సంక్షేమ హామీలను పునరుద్ఘాటించి ఎన్నికల మైదానంలోకి దిగడం రాజకీయంగా అనుకూలమని విశ్లేషకులు సూచిస్తున్నారు.సామాజిక సమీకరణ పరిషత్ ఎన్నికల్లో కీలక పాత్ర పోషిస్తుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయడం ద్వారా స్థానిక నాయకత్వంలో విస్తృత ప్రతినిధిత్వం కల్పించ బడుతుంది. అయితే రిజర్వేషన్ శాతం, వార్డు పునర్విభజన, జనాభా గణాంకాల ఖచ్చితత్వం వంటి అంశాలు వివాదాలకు దారితీ యవచ్చు. ప్రభుత్వం ముం దస్తుగా చట్టపరమైన అభ్యంతరాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని యోచిస్తోంది. రిజర్వేషన్ల ప్రకటనతోనే స్థానిక రాజకీయ సమీకరణాలు మారిపోతాయి కాబట్టి అభ్యర్థుల ఎంపికలో అన్ని పార్టీలూ జాగ్రత్తగా వ్యవహరించే అవకాశ ముంది. పరిషత్ ఎన్నికలు సాధారణంగా పార్టీ గుర్తులపై వాస్త వానికి రాజకీయ పార్టీల మద్దతుతో నిర్వహించ బడుతుం డగా... గ్రామస్థాయిలో పార్టీ ప్రభావాన్ని కొలిచే పరీక్షగా ఈ ఎన్నికలు భావించ బడుతున్నాయి. అధికార పార్టీకి ఇది తన పాలనపై ప్రజల అభిప్రాయాన్ని అంచనా వేసే వేదిక. ప్రతిపక్షాలకు ప్రభు త్వంపై ఉన్న అసంతృప్తిని సమీకరించే అవకాశం. ప్రచార వ్యూహాలు, అభ్యర్థుల ఎంపిక, కూటముల అవకాశాలు? ఈ ఎన్నికల్లో కీలక అంశాలుగా మారనున్నాయి.పరిపాలనా పరంగా కూడా ఎన్నికల నిర్వహణ పెద్ద సవాలు. ఓటరు జాబితాల నవీకరణ, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, సిబ్బంది నియామకం, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాల్లో సమగ్ర ప్రణాళిక అవసరం. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ పారదర్శక ప్రక్రియను అమలు చేయాలన్న ఆలోచన ప్రభుత్వ వర్గాల్లో ఉంది. యువత, మహిళా ఓటర్ల ప్రాధాన్యతను ప్రభుత్వం ప్రత్యేకంగా పరిగణిస్తోంది. గ్రామీణ యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించడం, మహిళా స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక సహాయం, గ్రామీణ వ్యాపారాలకు ప్రోత్సాహం?ఇవన్నీ ఎన్నికల సమయంలో ప్రధాన చర్చాంశాలుగా మారవచ్చు. సామాజిక సంక్షేమ పథకాల అమలు ప్రజల్లో ఎంతవరకు సానుకూల భావన కలిగించిందన్నది ఎన్నికల ఫలితాల్లో ప్రతిఫలించే అవకాశం ఉంది.రాజకీయంగా చూస్తే పరిషత్ ఎన్నికలు భవిష్యత్ అసెంబ్లీ ఎన్నికలకు ఒక ముందస్తు సంకేతంగా భావించ బడుతున్నాయి. గ్రామీణ ఓటరు మద్దతు ఏ దిశగా ఉందన్నది స్పష్టమవుతుంది. బీసీ రిజర్వేషన్లపై స్పష్టత, బడ్జెట్ సమా వేశాల అనంతర రాజకీయ వాతావరణం, పరిపాలనా సిద్ధత ఈ మూడు అంశాల సమన్వయం ఆధారంగానే తుది నిర్ణ యం వెలువడే అవకాశముంది. మొత్తానికి పరిషత్ ఎన్నికలు తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక మలుపు కావచ్చని చెప్పవచ్చు. ప్రజాస్వామ్యపు పునాది స్థాయిలో జరిగే ఈ ఎన్ని కలు రాష్ట్ర రాజకీయ దిశను నిర్దేశించే శక్తి కలిగి ఉన్నాయి. ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం, పరిపాలనా సామర్థ్యాన్ని ప్రజల ముందుంచి మద్దతు కోరుతుండగా, ప్రతిపక్షాలు ప్రజా సమస్యలను ఎత్తిచూపుతూ పోటీకి సిద్ధమవుతున్నాయి. బీసీ రిజర్వేషన్లపై స్పష్టత, బడ్జెట్ ప్రకటనల ప్రభావం, గ్రామీణ వాతావరణం ఈ మూడు అంశాల సమ్మేళనమే పరిషత్ ఎన్నికల ఫలితాన్ని నిర్ణయించ నున్నది. తెలంగాణ రాజకీయా ల్లో తదుపరి దశకు మార్గదర్శకంగా ఈ ఎన్నికలు నిలిచే అవకాశముంది.

## అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి భరోసా ఏది?

ఏ రాష్ట్రమైన, ఏ దేశమైన అభివృద్ధి చెందాలంటే అత్యున్నత విలువ లతో కూడిన ప్రాంతంగా విలసిల్లాలంటే, ఆ ప్రాంతంలోని ఉన్నత విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఇది చారిత్రక సత్యం, అయితే మన రాష్ట్రంలోని ఉన్నత విద్యను పరిశీలించినట్లయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఉన్నత విద్య రంగంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. కొత్త యూనివర్సిటీలు, కొత్త కోర్సులు, న్యాక్ ర్యాంకింగ్స్, డిజిటలైజేషన్, పరిశోధనలపై దృష్టి.. ఇలా ప్రభుత్వాలు తరచూ ఉన్నత విద్య అభివృద్ధి గురించి మాట్లాడుతున్నాయి. ఆ మాటలు ఆచరణలో సాధ్యం కావడానికి విద్యాభివృద్ధిలో నిత్యం వెనుక నుండి పనిచేస్తూ వ్యవస్థను నడిపించే నాన్ టీచింగ్ సిబ్బంది పరిస్థితి మాత్రం అగమ్య గోచరంగా తయారయ్యింది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 18 యూనివర్సిటీల్లో, ఉస్మానియా యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీ, అంబేద్కర్, శాతవాహన, మహాత్మాగాంధీ యూనివర్సిటీ, పాలమూరు, తెలుగు యూనివర్సిటీ, చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ, ఆచార్య ఎన్.జి. రంగా యూనివర్సిటీ, కాళోజి అగ్రికల్చరల్ యూనివర్సిటీ మొదలగు వాటిల్లో సుమారు 5 నుండి 6వేల మంది పై చిలుకు బోధనేతర సిబ్బంది నాన్‌టీచింగ్(అవుట్‌సోర్సింగ్) ఉద్యోగులు పనిచే స్తున్నారు. వీరిలో చాలా మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, డైలీ వేజ్ విధానంలో పనిచేస్తున్నారు. యూనివర్సిటీ పరిపాలన, పరీక్షల నిర్వహణ, విద్యార్థుల సర్టిఫికెట్లు, లైబ్రరీలు, ల్యాబ్‌లు, అకౌంట్స్, అడ్మినిస్ట్రేషన్ వంటి కీలక విభాగాలన్నింటినీ నడిపిస్తున్నవారు వీరే. అయినా సరే, వీరి జీవన భద్రతపై ప్రభుత్వానికి ఎందుకు శ్రద్ధ లేదు?గత ఏడేళ్లుగా వీరి వేతనాల్లో ఎలాంటి గణనీయమైన సవరణ లేదు. చాలాచోట్ల సకాలంలో జీతాలు కూడా అందడం లేదు. ఒకవైపు ధరలు పెరుగుతుంటే, మరోవైపు స్థిర ఆదాయం లేక కుటుంబ బాధ్యతలు ఎలా నిర్వహించాలన్నది అవుట్ సోర్సింగ్ సిబ్బందికి పెద్ద సమస్యగా మారింది. యూనివర్సిటీల్లో రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పని చేస్తున్నా, వారికి లభించే ప్రయో జనాలు మాత్రం నాన్‌టీచింగ్ సిబ్బందికి దక్కడం లేదు. 'సమాన పనికి సమాన వేతనం' అన్న సూత్రం వీరి విషయంలో ఎందుకు అమలు కావడం లేదు? ప్రభుత్వం తరచూ విద్యా వ్యవస్థలో నాణ్యత పెంచాలంటూ ప్రక టనలు చేస్తోంది. న్యాక్ ర్యాంకులు మెరుగుపడాలంటే అకడమిక్ స్టాఫ్‌తో పాటు పరిపాలనా వ్యవస్థ కూడా బలంగా ఉండాలి. కానీ ఆ వ్యవస్థను నడిపించే సిబ్బందే అసంతృప్తితో ఉంటే, నాణ్యత ఎలా పెరుగుతుంది? ఉద్యోగ భద్రత లేని సిబ్బందితో సమర్థవంతమైన పరిపాలన సాధ్యమా ఉన్నత విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నామని చెప్పుకునే గొప్పలు ఎండమావులు కాక ఏమవుతావుతాయి? నాన్‌టీచింగ్ సిబ్బంది డిమాండ్లు కొత్తవేమీ కాదు. రెగ్యులరైజేషన్, వేతన సవరణ, సామాజిక భద్రత, ప్రమోషన్లు వంటి అంశాలు ఎన్నో ఎండ్లుగా పెండింగ్‌లోనే ఉన్నాయి. ప్రభుత్వం మారినా, హామీలు ఇచ్చినా, ఫైళ్లు కదలడం లేదు.

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు జిల్లాలో ఏర్పాట్లు పూర్తి





**సిద్ధిపేట :** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు జిల్లాలో ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. నేటి నుండి ఏప్రిల్ 18వ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షల ఏర్పాట్లపై మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత శాఖలో ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు మరియు జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారులతో సమీక్షించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మొదటి సంవత్సరం విద్యార్థులు 9946 మంది మరియు రెండో సంవత్సరం విద్యార్థులు 10089 మంది మొత్తం 20035 మంది పరీక్షలకు హాజరుకానుండగా 42 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లాలో ఎలాంటి ఆవంచనీయ సంఘటన జరగకుండా ఇంటర్మీడియట్ పరీక్షలను పగడ్బందీగా నిర్వహిస్తామని తెలియజేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల జిల్లా అధికారులతో మాట్లాడుతూ. నేటి నుంచి వచ్చే నెల మార్చి 18వ వరకు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, పరీక్షలు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహిస్తారని వివరించారు. పరీక్షా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలు సజావుగా కొనసాగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. ముఖ్యంగా పరీక్షలు సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా, నిరంతరం విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు, అలాగే పరీక్ష కేంద్రాల వద్ద ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేసి, తగినన్ని మందులు నిల్వ పెట్టాలని వైద్య అధికారులకు సూచించారు, అవసరమైన పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను, పరీక్షా కేంద్రాల వద్ద 163 బి ఎన్ఎస్ సెక్షన్ ఏర్పాటు చేయాలని, అలాగే పరీక్షలు కేంద్రాల సమీపంలో జిరాక్స్ షాపులను మూసి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు, వేసవి దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన త్రాగునీరు సమకూర్చి, కేంద్రాల పరసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు, పరీక్ష సమయానికి విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ బస్సులు నడపాలని, పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదని ఆదేశించారు. అలాగే విద్యార్దులు నిర్దేశించిన సమయంలోపు పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే పరీక్షల సమయంలో విద్యార్దులు మానసికంగా ఒత్తిడికి గురైతే, ఒత్తిడిని తట్టుకొని ప్రశాంతంగా పరీక్షలు వ్రాసేవిధంగా టేలి మానస్ నెం: 14416 కి ఫోన్ చేస్తే నిపునులు కౌన్సిలింగ్ ల ఇస్తారన్నారు విద్యార్దులు సమస్యలను నివృత్తి చేసుకోనుటకు కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెం: 9949330191 కి ఫోన్ చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఐపిఎస్ ఆయేషా ఫాతిమా, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, డీఈవో శ్రీనివాస్ రెడ్డి, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ధనరాజ్, డిపిఓ రవీందర్, ఆర్టీసీ, రవాణా తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీఎంబర్స్మెంట్ మీద స్పందించకపోతే విద్యార్థి లోకం తిరగబడుతుంది
### కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన ఈటల



**హైదరాబాద్ :** ఫీజు రీఎంబర్స్మెంట్ రాలేదని విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా రేవంత్ రెడ్డి సర్కార్కు చీమకుట్టినట్టు కూడా లేదని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ విమర్శించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జరిగిన అఖిలపక్ష విద్యార్థి సంఘాలు, మేధావులు, ఎస్సీ ఎస్టీ సంఘాల విస్తృతస్థాయి సమావేశానికి ఆయన హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన ఈటల. రేవంత్ రెడ్డిది బండరాయి లాంటి ప్రభుత్వం. మానవత్వం లేని ప్రభుత్వం. మనిషైతే ప్రాణం విలువ తెలుస్తుంది. భూములు అమ్మి డబ్బులు డిల్లీకి పంపిస్తున్నాడు. కేసీఆర్ లెక్కనే ఈ సీఎం చుట్టూ కూడా ల్యాండ్ మాఫియా తయారయ్యింది. పేరుకే ప్రజాస్వామ్యం తప్ప పవర్ అంతా సెంట్రలైజ్ అయిపోయింది. హైడ్రా భూమాఫియాకు కొమ్ము కాస్తుంది. చట్టం చట్టబండలై బాసుల ఆదేశాల మేరకే పనులు జరుగుతున్నాయి. దేనికైనా హద్దు పద్దు ఉంటుందన్నారు. గతంలో మాలాంటి ఇందిరా పార్క్ దగ్గర ధర్నాలో మాట్లాడితే ఆ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ధర్నా చేసేవారు కొంత సంతోషపడేవారు. అసెంబ్లీ సమావేశాలు జరిగేటప్పుడు ఈ సమస్య పరిష్కరించండి అని వినతి పత్రాలు ఇచ్చేవారు. కానీ ఇప్పుడు ధర్నాలలో అఖిలపక్ష నాయకులు మాట్లాడినా, సభలో ప్రతిపక్ష నాయకులు సమస్యలు లేవనెత్తినా ప్రభుత్వానికి చీమకుట్టినట్టుగా లేదు అనడానికి సజీవ సాక్ష్యం ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు. మీరు స్పందించకపోతే తెలంగాణ సమాజం తిరగబడుతుందని హెచ్చరిస్తున్నాను. ఫీజురెంబర్స్ మెంట్ బకాయిలు అనేవి కొద్ది మంది కాలేజీ యాజమాన్యాల సమస్య కాదు లక్షల మంది తల్లిదండ్రుల వేదన. ఫీజు కట్టలేదని కాలేజీలో అవమానం ఎదుర్కొని ఆత్మహత్యలు చేసుకున్న వారి దీన గాథ ఇది. మనిషి అనేటువంటి వాడికి తెలుస్తుంది ప్రాణం విలువ, బాధ అంటే ఏమిటి అని. ఈ ప్రభుత్వం మానవత్వం కోల్పోయి బండరాయి లెక్క మారింది. ఎన్నికల్లో హామీలు ఇస్తున్నప్పుడు నేను ఇన్ని డబ్బులు ఎక్కడి నుంచి తీసుకొస్తారు అని ప్రశ్నించాను.. ఆరోజు ఆయనకే తెలివి ఉందా మాకు లేదా అని దబాయించారు. హైదరాబాదులో తునక భూమి అమ్మితే వేలకోట్ల రూపాయలు వస్తాయి వచ్చిన హామీలను అమలు చేస్తానన్న వ్యక్తి రేవంత్ రెడ్డి. వచ్చి రెండు సంవత్సరాలు దాటింది. తునకలు అమ్ముకుంటున్నారు.. ప్రభుత్వంలో ఉన్నట్టుగానే ఈ ముఖ్యమంత్రి చుట్టూ కూడా ల్యాండ్ బ్రోకర్లు, ల్యాండ్ మాఫియా తయారయ్యారు. ఎల్లమ్మబండలో ఉన్న ప్రభుత్వ భూమి ప్రైవేట్ భూమి అని సుప్రీంకోర్టులో నెగ్గింది అంటేనే వారితో ఈ ప్రభుత్వం ఎంతగా కొల్యూడ్ అయిందో అర్థమవుతుంది. దాని విలువ 7వేల కోట్లు. ఫీజు రీయింబర్స్మెంట్ ఇచ్చేది 9 వేల కోట్లు.. ఎల్లమ్మ బండ భూమి అమ్మితే వచ్చేది 7వేల కోట్లు. నిజంగా ముఖ్యమంత్రి దమ్ముంటే ప్రజల పట్ల ప్రేమ ఉంటే నిజంగా సమస్యలు పరిష్కరించాలని ఉంటే ఎందుకు ఈ భూమిని బ్రోకర్లకు కట్టబెడుతున్నాడో సమాధానం చెప్పాలి. హైడ్రా వస్తే పేదల భూములు ఇల్లు పార్కులు కాపాడుతారు అనుకున్నాం ల్యాండ్ మాఫియా గుండెల్లో రైళ్లు పరిగెడతాయని అనుకున్నాం, కానే హైడ్రా ఈ ల్యాండ్ బ్రోకర్లకు అండగా నిలుస్తుంది. గాజుల రామారంలో దగ్గర సర్వేనెంబర్ ఏడులో 300 ఎకరాల భూమిలో 40 గజాల్లో గుడిసెలు వేసుకుంటే వాటిని కూలగొట్టారు కానీ ల్యాండ్ మాఫియా చేతిలో ఉన్న భూమిని మాత్రం ముట్టలేదు. పేదల ఇల్లు కూలగొట్టి 15 వేల కోట్ల రూపాయల విలువగల భూమిని కాపాడామని ప్రకటన ఇచ్చుకోవడం నిస్సిగ్గుగా ఉంది. 5వేల కోట్ల పెట్టి గాంధీ విగ్రహాలు పెడతాను, లక్షన్నర కోట్లు పెట్టి మూసి ప్రక్షాళన చేస్తానని ముఖ్యమంత్రి చెప్తున్నారు.. అభ్యంతరం లేదు కానీ మా పిల్లల ఆత్మహత్యలు ఆపి, మా పిల్లలకు దూరమవుతున్న విద్య అందించిన తర్వాత మీ ఇష్టం వచ్చినట్టు చేసుకోండి. చీఫ్ సెక్రటరీ స్థాయి అధికారి ఫైనాన్స్ సెక్రెటరీలు మా చేతిలో కూడా ఏమీ లేదుని చేతులెత్తేస్తున్నారు. పేరుకే ప్రజాస్వామ్యం తప్ప పవర్ అంతా సెంట్రలైజ్ అయిపోయింది. ముఖ్యమంత్రి కార్యాలయం ఆర్థిక మంత్రి చెప్పితే తప్ప బిల్లులు రాని పరిస్థితి ఉంది. ఈ రాష్ట్రం ఎటువైపు పోతుందో అర్థం చేసుకోవాలి. రిటైర్డ్ ఉద్యోగులకు వారు దాచుకున్న బెనిఫిట్స్ అందడం లేదు. కాంట్రాక్టు పని చేసిన వారు బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కానీ బిల్లుల కోసం బ్రోకరిజం చేసే వాళ్ళు మాత్రం కోట్లకు పడగలెత్తుతున్నారు. డబ్బులు సంపాదించాలి కేంద్ర పార్టీకి పంపించాలి అనే జెండా తప్ప మరోటి లేదు. పిల్లి కళ్ళు మూసుకొని పాలు తాగినట్లుగా మీరు పనులు చేస్తున్నారు కానీ మీరు చేస్తున్నవన్నీ లెక్క రాసి పెడుతున్నాము. సందర్భం వచ్చినప్పుడు తెలంగాణ సమాజం సత్తా చూపిస్తుంది. దేనికైనా హద్దు పద్దు ఉంటుంది.. తెలంగాణ సమాజానికి మాయ చేయడం రాదు బరిగిసి కొట్లాడుతుంది. పాతబకాయిలు అని తప్పించుకుంటున్నారు పాత బకాయిలు ఉన్న ఇళ్ల బిల్లు, కరెంటు బిల్లు, నల్లాబిల్లును వసూలు చేయడం లేదా ? బకాయిలు ఎట్లా వసూలు చేసుకుంటున్నారో గతంలో ఉన్న బకాయిలను కూడా చెల్లించాలని జ్ఞానం మీ ప్రభుత్వానికి లేదా ? అధికారులారా మీరు బానిసలు లెక్క పనిచేయకండి. వాళ్లకంటే సోయి లేదు, ఐఏఎస్ అధికారులు మీరేనా చెప్పండి. మంచి పోస్టింగుల కోసం వాళ్ల దగ్గర బానిస లెక్క మారటం జుగుప్సాకరంగా ఉంది. తెలంగాణలో సామాన్య ప్రజలకు దిక్కు మొక్కు లేకుండా పోయింది. చట్టం చట్టబండలై బాసుల ఆదేశాల మేరకే పనులు జరుగుతున్నాయి. స్వామిబద్ధంగా న్యాయబద్ధంగా ధర్మపద్ధంగా పాలన జరగడం లేదు. ఇది మంచిది కాదు. తెలంగాణ తెచ్చుకుంది ఇందుకోసం కాదు. తెలంగాణ తెచ్చుకుంది ఆకలి కేకలు లేని ఆత్మహత్యలు లేని సమాజం కోసం. తెలంగాణ ప్రజలారా కొంతమంది సంఘాలు నాయకులు మాట్లాడినంత మాత్రాన ఈ సమస్య పరిష్కారం కాదు. మీరు కన్నెర్ర చేస్తేనే పరిష్కారం అవుతుంది. కర్రు కాల్చి వాత పెట్టే స్థాయికి రాకపోతే వీరు మారరు. ప్రజల కన్నీళ్లు పెడుతున్నప్పుడు రాజకీయ పార్టీలు కూడా బయటకు వచ్చి ప్రజల అవసరాల కోసం కోట్లాడాలని పిలుపు నిచ్చారు.. మీరు చేస్తున్న ఈ ఉద్యమానికి నా సంపూర్ణ మద్దతు ఉంటుందనీ ఈటల రాజేందర్ అన్నారు.

## గాంధీ విగ్రహం వద్దు

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా బాపూఘాట్ వద్ద ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్న నిర్ణయం ఇప్పుడు సరికొత్త చర్చకు దారితీసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం భారీ వ్యయంతో 'గాంధీ సరోవర్' ప్రాజెక్టును నిర్మించి, అక్కడ గాంధేయవాద కేంద్రాన్ని నెలకొల్పాలని ప్రణాళికలు సిద్ధం చేసింది. అయితే, ఈ భారీ విగ్రహ ఏర్పాటుపై స్వయంగా గాంధీజీ మునిమనుమడు తుషార్ గాంధీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. విగ్రహాల ఏర్పాటు కంటే ప్రజల ప్రాథమిక అవసరాలకే ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి హితవు పలికారు. ఈ ప్రాజెక్టుపై తన నిరసనను వ్యక్తం చేస్తూ, విగ్రహాల కోసం కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదని తుషార్ గాంధీ అభిప్రాయపడ్డారు. దేశంలో విగ్రహాల సంస్కృతి పెరిగిపోతోందని ఆవేదన వ్యక్తం చేస్తూ, ఆ నిధులను విద్యాసంస్థలు, వైద్య సౌకర్యాల మెరుగుదల కోసం కేటాయిస్తే అది నిజమైన గాంధేయవాదం అవుతుందని ఆయన స్పష్టం చేశారు. బాపూ ఆశయాలను విగ్రహాల రూపంలో కాకుండా, సామాన్య ప్రజల సంక్షేమంలో ప్రతిబింబించేలా చూడాలని ముఖ్యమంత్రికి సూచించారు. తాను వ్యక్తిగతంగా విగ్రహాల ప్రతిష్టకు వ్యతిరేకమని చెబుతూ, ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునరాలోచించుకోవాలని కోరారు. మరోవైపు, ఈ ప్రాజెక్టు కోసం లంగర్ హౌస్ పరిసరాల్లో జరుగుతున్న భూసేకరణ ప్రక్రియ స్థానిక ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. తమ నివాసాలను కోల్పోతామనే భయం ఒకవైపు, పర్యావరణ అనుమతులు లేకుండా పనులు మొదలుపెడుతున్నారనే విమర్శలు మరోవైపు వినిపిస్తున్నాయి. అయితే, ప్రభుత్వం మాత్రం ఇది కేవలం పర్యాటక ప్రాజెక్టు మాత్రమే కాదని, మూసీ నదిని ప్రక్షాళన చేసి హైదరాబాద్ రూపురేఖలను మార్చే ప్రక్రియలో ఇదొక కీలక భాగమని సమర్థించుకుంటోంది.

## ఇంటర్, 10వ తరగతి పరీక్షలను పకడిబందిగా నిర్వహించాలి
### సీఎస్ కె.రామ కృష్ణ రావు

నేటి నుంచి మార్చి 18 వరకు ఇంటర్ థియరీ పరీక్షల నిర్వహణపరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యమైనా అనుమతి. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి. పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి10వ తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్.. ఇంటర్ పరీక్షలను రాష్ట్రంలో కట్టుదిట్టంగా నిర్వహించాలని సి.ఎస్.కె. రామకృష్ణారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సీఎస్ కె.రామ కృష్ణ రావు ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ కె.రామ కృష్ణ రావు మాట్లాడుతూ. నేటి నుంచి మార్చి 18 వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యమైనా విద్యార్థులను అనుమతించాలని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాలకు ఎవరికీ సెల్ ఫోన్ తీసుకుని రావడానికి అనుమతి లేదని, సీసీ కెమెరాల సమక్షంలోనే ప్రశ్నాపత్రాలు సీల్ ఓపెన్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ప్రవేశద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని, పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు.

## బఫర్ జోన్ పేరుతో ఇండ్ల తొలగింపును ఆపాలి
### సీపీఐ (ఎమ్ఎల్) సీపీ రెడ్డి పార్టీ
### జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ డిమాండ్

**హైదరాబాద్ :** మూసి సుందరీకరణలో భాగంగా బఫర్ జోన్ పేరుతో పేదల ఇండ్లను కూల్చాడ నీ తక్షణమే నిలిపి వేయాలని సీపీఐ ( ఎమ్ ఎల్) సీపీ రెడ్డి పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం న్నీ డిమాండ్ చేశారు ఈ మేరకు ఒక ప్రకటనలో పేర్కొన్నారు ' మూసి నది మురికి కూపంగా మారిన నేపద్యంలో ప్రక్షాళన, నిజమైన నిజమైన పునర్జీవం జరగాలని హైదరాబాద్ ప్రజలు కోరుకుంటున్నారు, కానీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను చూస్తుంటే ప్రక్షాళన కంటే సుందరీకరణ, రియల్ ఎస్టేట్, టూరిజం వ్యాపారికరనే కె ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టం అవుతున్నది అని మూసి నదికి ఇరు వైపుల 50 మీటర్లు వరకు " బఫర్ జోన్" పేరుతో దశద్బులుగా నివసిస్తున్న ప్రజల ఇండ్లను తొలగించేందుకు ప్రభుత్వం సిద్ధపడటం అన్యాయమైనది , ప్రభుత్వ అనుమతులతో నిర్మించుకున్న ఇండ్లను ఇపుడు అక్రమంగా ఎలా ప్రకటిస్తారు? బఫర్ జోన్ లో ఉంటే గతంలో అనుమతులు ఎలా ఇచ్చారు? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ఏక పక్షంగా కూల్చివేతలు చేపట్టడం ప్రజాస్వామ్య విరుద్ధం అని పేర్కొన్నారు, మూసి నది వరదలతో ఏనాడు మునిగి పోనీ బస్తీలు, కాలనీలను ఈ ప్పుడు తొలగించాల్సిన అవసరం ఏమొచ్చింది? గరిష్ట నది ప్రవాహ మట్టం వివరాలను ఎందుకు ప్రజలకు వెల్లడించడం లేదు? అని నిలదీశారు" గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ ' రీ వర్ ఫ్రోంట్ డెవలప్మెంట్" పేర్లతో పేద ప్రజల ను నిరస్రేయుల్ని చేసి, ఆ భూములను ,టూరిజం,ప్రవేట్ ప్రాజెక్టు లకు కట్ట బట్టే ప్రయత్నని విరమించుకోవాలని డిమాండ్ చేశారు, గుజరాత్ లోని సబర్మతి నది అభివృధి నమూనతో వేలాది పేదలను అక్కడ నుండి తరిమేసి నారు,అక్కడి పరిస్థితి హైదరాబాద్ ప్రజల కు రాబోతున్నది కావున రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెన్నకి తీసుకోవాలని డిమాండ్ చేశారు ,ఆ ప్రాజెక్ట్ డీ పి ఆర్ , ఎమ్ ఎఫ్ ఎల్ వివరాలను బహిర్గతం చెయ్యాలని కోరారు మూసి నది పరివాహక ప్రజల శాశ్వత పరిష్కారం తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షం లో మూసి బాదితుల పక్షాన ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు

## డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం
### జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేట :** రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా చేపట్టిన 'ఏరైవ్ అలైవ్ ' 2వ విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆటో, టాక్సీ మరియు పోలీస్ వాహన డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాన్ని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని, ముఖ్యంగా డ్రైవర్లకు కలర్ బ్లైండ్, వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం జరుగుతుంది అని అలాంటి వారికి చికిత్స ద్వారా కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకొని తగిన జాగ ముఖ్యంగా డ్రైవర్లకు సమస్యలు లేకుండా కంటి చూపు సక్రమంగా ఉండటం అత్యవసరమని తెలిపారు. కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఆటో, టాక్సీ డ్రైవర్కు కంటి వైద్య పరీక్షలు నిర్వహించాలనే ఉద్దేశంతో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు అందించడమే కాకుండా, తగిన చికిత్సలు కూడా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా అందించబడతాయని ఎస్పీ వివరించారు. డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై పలు ముఖ్య సూచనలు చేశారు. వాహనాలు నడిపేటప్పుడు వేగ పరిమితులను తప్పనిసరిగా పాటించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రహదారి సూచనలను పాటించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, కారులో సీట్ బెల్ట్ మరియు ద్విచక్ర వాహనంపై హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగించరాదని, అలసట లేదా నిద్రలేమి ఉన్నప్పుడు వాహనం నడపవద్దని హెచ్చరించారు. వాహనాలకు సంబంధించిన లైసెన్స్, ఇన్సూరెన్స్, ప్యూసీ, రిజిస్ట్రేషన్ వంటి పత్రాలు చెల్లుబాటు అయ్యేలా చూసుకోవాలని, బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగా ఉన్నాయో లేదో నిరంతరం పరిశీలించాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న జాగ్రత్త ప్రాణాలను కాపాడగలదని ఎస్పీ పేర్కొన్నారు.

ఈ శిబిరం ద్వారా మొత్తం 70 మంది డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించామని, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి ప్రమాద రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరారు.